Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 05.01.2018, శుక్రవారం సంపుటి : 37 సంచిక : 31 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

> ప్రజలను బద్నాం చేస్తున్న చంద్రబాబు
> ప్రజా పాలకులు కూడా ప్రజల్ని ఇంతగా నిందించలేదు



## సిగ్గుపడాల్సింది...
# వేయనందుకా? వేసినందుకా?

ఎవరు సొమ్ము ఎవరు తింటున్నారు... ఎవరి సొమ్ముతో ఎవరు జల్సాలు చేస్తున్నారు... ఎవరి సొమ్మును ఎవరు కొల్లగొడుతున్నారు... ఎవరిని చూసి ఎవరు సిగ్గుపడాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేనందుకు నాయకులు సిగ్గుపడాల్నా? ఈ నాయకుల ఉత్తుత్తి హామీలు నమ్మి ఓట్లేసినందుకు ప్రజలు సిగ్గుపడాల్నా?

ఆంధ్రప్రదేశ్ ప్రజలు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిని మొదలుకొని నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నందమూరి తారక రామారావు, డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి లాంటి గొప్ప నాయకులెందరినో చూసారు. రాష్ట్రం అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వాళ్లెంతో కృషి చేశారు. (మిగతా 11వ పేజీలో)

## నెల్లూరుకు క్రికెట్ గని...
# M.S.ధోని





### ఉపరాష్ట్రపతితో కలిసి స్వర్ణభారత్ సంక్రాంతి సంబరాలలో పాల్గొననున్న క్రికెట్ దిగ్గజం

భారత క్రికెట్ దిగ్గజం, ఇండియన్ క్రికెట్ టీమ్‌ను విజయాలకు చిరునామాగా మార్చిన సారధి మహేంద్రసింగ్ ధోనీ ఈ నెల 12వ తేదీన నెల్లూరుజిల్లాకు వస్తున్నారు. ఆరోజు వెంకటాచలంలోని (మిగతా 11వ పేజీలో)



## వారి మధ్య...
# ఆరని మంటలు

### తన మనసుకు కష్టం కలిగించాడంటూ కాకాణిపై సోమిరెడ్డి పరువునష్టం దావా

11లో





# అధ్వాన్నంగా ఆత్మకూరు - వింజమూరు రోడ్డు

## వాహనదారులకు రహదారిపైనే నరకం



ఆత్మకూరు – వింజమూరు మార్గంలో దాదాపు 12కిలోమీటర్ల రోడ్డు అధ్వాన్నంగా తయారై వాహనదారులకు నరకం చూపిస్తోంది. ఈ రోడ్లోని గుంతల్లో పడి వాహనాలు డ్యాన్సులు చేస్తున్నాయి. ఆత్మకూరు నుండి వింజమూరు వెళ్ళే మార్గంలో నెల్లూరుపాలెం నుండి రాజవోలు వరకు గతంలో సింగిల్‌లైన్‌గా వున్న రోడ్డును డబుల్‌లైన్‌గా మార్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ఉండబట్టి నిధులు తెచ్చి ఈ రోడ్డును డబుల్‌లైన్ చేయించారు. రాజవోలు దాటిన దగ్గర నుండి వింజమూరు దాకా ఉదయగిరి అసెంబ్లీ పరిధి వస్తుంది. అప్పుడే మంత్రి రామనారాయణరెడ్డి తలచుకుని వుండుంటే వింజమూరు దాకా డబుల్‌రోడ్డు చేసివుండొచ్చు. కాని, అప్పుడు ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఉండడం, ఆయన వైసిపిలో చేరడం మూలంగా రాజకీయ కారణాలతో ఈ బాలెన్స్ రోడ్డును నిర్లక్ష్యం చేశారు. సరే, తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది కదా, ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావన్నా దీనిని పట్టించుకుని బ్యాలెన్స్ సింగిల్‌రోడ్డును డబుల్‌లైన్ చేసేదానికి చొరవ చూపాడా అంటే అదీలేదు. ఆయన నియోజకవర్గంలోనే పెద్దగా ఉండేది లేదు. ఇక ఈ రోడ్డునేం పట్టించుకుంటాడు. రాజవోలు నుండి వింజమూరు దాకా రోడ్డు గుంతలమయమై అధ్వాన్నంగా మారింది. ప్రతిరోజూ వందల సంఖ్యలో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటాయి. కావలి, ఆత్మకూరుల మధ్య ఆర్టీసీ బస్సులు తిరుగుతుంటాయి. ఇటీవల ముంబై రోడ్డును మూడులైన్ల సిమెంట్ రోడ్డుగా మార్చాక వింజమూరు వైపు వెళ్ళే ప్రైవేట్ వాహనాల వాళ్ళు సంగం, కలిగిరి మీదుగా కాకుండా నెల్లూరుపాలెం మీదుగా వింజమూరు కెళుతున్నారు. కాకపోతే ఈ 12కిలోమీటర్ల సింగిల్‌రోడ్డును కూడా డబుల్ లైన్ చేస్తే ప్రయాణం చాలాసులభంగా వుంటుంది. దీనిపై ఉదయగిరి ఎమ్మెల్యే శ్రద్ధ చూపాల్సి వుంది.

# ప్రతి పేదవానికి మూడురకాల ఇళ్ళు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ఇళ్ళు లేని ప్రతి పేదవానికి వారి కోరిక మేరకు ప్రభుత్వం సూచించిన మూడు రకాల ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డా॥ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గత నెల 31న నెల్లూరు జనార్ధన్‌రెడ్డి కాలనీలో నిర్మితమౌతున్న గృహ సముదాయ ప్రాంగణంలో లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మునిసిపాలిటీలలో 98 మునిసిపాలిటీలలో గృహసముదాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి తదితర ప్రాంతాల్లో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 43వేల ఇళ్ళు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తొలిసారిగా రాష్ట్రంలోని షీర్వాల్ టెక్నాలజీతో అత్యాధునికంగా అన్ని వసతులతో గృహనిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మొత్తంమీద 73వేల ఇళ్ళు లక్ష్యం కాగా, రాష్ట్రంలోని 5లక్షల పైన ఇళ్ళ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎండి దీవాన్, పురపాలకశాఖ డైరెక్టర్ కన్నబాబు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్పొరేటర్ ఎస్.కె.సల్మా తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా...

# అల్లూరు గ్రామదేవతల తిరునాళ్ళు



నెల్లూరుజిల్లా అల్లూరు గ్రామంలో ప్రఖ్యాతిపొందిన అల్లూరు గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మల తిరునాళ్ళు ఈ నెల 2న అంగరంగ వైభవంగా నేత్రపర్వంగా జరిగాయి. కావలి మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆచారం ప్రకారం కుమ్మరివీధి నుంచి మూడు చద్దికుండలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి నందిబొమ్మ వద్ద, మహాలక్ష్మమ్మ గుడివద్ద, పోలేరమ్మ ఆలయం వద్ద ఉంచారు. అనంతరం భక్తులు కుండల్లో ఇళ్ళ నుంచి చద్దిని తీసుకువచ్చి మూడుచోట్ల నైవేద్యం పెట్టారు. ఈ క్రమంలో కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శివప్రియ దంపతులు తమ ఇంటి నుంచి దాదాపు 50మంది మహిళలతో కలిసి చద్దికుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్ళి నైవేద్యం సమర్పించారు. అనంతరం సేకరించిన చద్దిని ప్రజలందరికీ పంపిణీ చేశారు. ఈ ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు ఆసక్తి చూపారు. పోలేరమ్మకు బంగారు చీర, బంగారు కిరీటం ఏర్పాటుచేశారు. వీటిని ధరించిన అమ్మవారు సాయంత్రం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి పొంగించిన పొంగళ్లను పెద్ద కాపు, పెద్ద మాదిగ, పెద్ద గొల్ల, చాకలి, మంగలికి సంప్రదాయబద్దంగా అందించి అనంతరం భక్తులకు పంచిపెట్టారు. సాయంత్రం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

తిరునాళ్ళ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటాలు, వేటపాళెం తప్పెట్లు, తీన్‌మార్, కీలుగుర్రాలు, చెక్కబొమ్మలు, కేరళడ్రమ్స్, తంజావూరు డ్యాన్స్ సందర్శకులను అలరించాయి. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కోటికి సన్మానం చేశారు. ప్రముఖ గాయకులు హేమచందర్, శ్రావణభార్గవి, పాడుతాతీయగా విన్నర్ నాదప్రియ ఆలపించిన సినీ గీతాలు ఆకట్టుకున్నాయి. జబర్దస్త్ ఫేం శాంతికుమార్ మిమిక్రి, హైదరాబాద్ బృందం నృత్యప్రదర్శనలు యువతను ఉర్రూతలూగించాయి.

# క్రీడల్లో గూడూరుకు ప్రత్యేక గుర్తింపు



గెలుపొందిన క్రీడాకారులతో ఎమ్మెల్యే సునీల్

క్రీడల్లో గూడూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ది గూడూరు షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ స్థాయి పురుషుల వెటరన్ పోటీల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఆయా క్రీడల్లో గూడూరువాసులు చాలామంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటారని గుర్తు చేశారు. క్రీడాభివృద్ధికి చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గూడూరులో క్రీడాకారులకు కొదవ లేదని, ఆటలాడేందుకు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో కాస్త ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విజేతలను ప్రకటించారు. పురుషుల విభాగంలో సాయి, సునీల్ విజేతలుగా నిలిచారు. రన్నర్స్‌గా రూపేష్, బంటి, వెటరన్స్ విభాగంలో విన్నర్స్‌గా సురేష్, శ్రీనివాసులు, రన్నర్స్‌గా జమమ్ముల్లా, కలాం, పోలీసుల విభాగంలో విన్నర్‌గా ప్రభాకర్, చంద్ర, రన్నర్స్‌గా గణేష్, శివ నిలిచారు. విజేతలకు జ్ఞాపికలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సుబ్బారావు, అసోసియేషన్ ప్రతినిధులు మునిగిరీష్, ఎస్.ఐ నరేష్, స్థానికులు కలాం, జమాల్, గిరిబాబు, చంద్ర, బాబ్జి, కోదండపాణి, సునీల్ పాల్గొన్నారు.

# రంగనాథుని ఆదాయం రూ.14.70లక్షలు

నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో ఈ ఏడాది ముక్కోటి, నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా భక్తులు కానుకల రూపంలో శ్రీ స్వామివారికి హుండీల ద్వారా రూ.14,70,647 సమర్పించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ మంచికంటి సుధాకర్‌రావు, ఇ.ఓ కోవూరు జనార్ధన్‌రెడ్డి పాలకమండలి సభ్యులు, భక్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 2వ తేదీన లెక్కింపు కార్యక్రమం జరిగింది. టిక్కెట్ కలెక్షన్లు ద్వారా రూ.10,36,132, తాత్కాలిక హుండీల ద్వారా రూ.4,34,515లు ఆదాయం లభించింది.

# పెంచలకోన ఆదాయం రూ.11.68 లక్షలు

ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోన దేవస్థానానికి నూతన సంవత్సరం ఒక్కరోజు భక్తులు ద్వారా రూ.11.68లక్షలు రాబడి వచ్చిందని దేవస్థానం అధికారులు ఈ నెల 2న తెలిపారు. తలనీలాల టిక్కెట్లు ద్వారా రూ.18,880లు, శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.3,72,300లు, బ్రేక్ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.77,400, టోల్‌గేట్ ద్వారా రూ.34,500, ప్రసాదాలు విక్రయాలు ద్వారా రూ.4,52,350లు, అన్నదానం పథకం ద్వారా రూ.1,69,849, కళ్యాణం చదివింపులు ద్వారా రూ.9,074 రాబడి వచ్చినట్లు తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్‌కు

# ఆత్మకూరు సి.ఐ

విధి నిర్వహణలో అలసత్వం, కేసుల తారుమారు తదితర ఆరోపణల నేపథ్యంలో నెల్లూరుజిల్లా ఆత్మకూరు సి.ఐ షేక్ ఖాజావలిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్‌మెంట్ చేస్తూ జిల్లా ఎస్పీ పిహెచ్‌డి రామకృష్ణ ఈ నెల 2న ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఇటీవల ప్రభుత్వ అధికారులపై టిడిపి నేతల దాడులు అధికమయ్యాయి. బాధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో, తదితర పరిణామాల కారణాలతో ఎస్పీ ఆత్మకూరు సి.ఐ ఖాజావలి, ఎస్సైలకు ఛార్జిమెమోలు ఇచ్చి, వివిధ ఆరోపణల నేపథ్యంలో సి.ఐ ఖాజావలిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్‌మెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# భక్తిశ్రద్ధలతో పుష్పయాగం



నెల్లూరురూరల్ పొట్టేపాలెంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో దేవస్థానాన్ని అలంకరించారు. ఈ వేడుకకు కొండ్లపూడి సురేష్‌రెడ్డి దంపతులు, అడపాల శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

**కోదండరాముడి క్యాలెండర్:** అలాగే దేవస్థానం 2018 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆలయ ఛైర్మెన్ పొన్నాల రామచంద్రారెడ్డి, ఇ.ఓ గోపి, ఆలయ ట్రస్టీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు

ఈనెల 6న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి 6వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడులో ఏర్పాటు చేసే జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద ఆటలపోటీలు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, ముగ్గులు, తదితర పోటీలను నిర్వహించాలని ఆదేశించారు. వివిధ శాఖలు తమ సిబ్బందితో హాజరుకావాలని, అక్కడ నిర్వహించే కార్యక్రమాలన్ని నెల్లూరుజిల్లా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి బింబించే విధంగా వుండాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో వుంచుకొని కార్యక్రమాలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ పి.హెచ్.డి. రామకృష్ణ మాట్లాడుతూ సభాస్థలి వద్ద బారికేడ్లు పటిష్టంగా కట్టాలని, హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు తుమ్మ, పిచ్చిచెట్లు లేకుండా చూడాలని అధికారులను కోరారు.

# నన్ను ముందుకు నడిపింది ఆయనే!

## - రత్నం సార్ గురించి మంత్రి నారాయణ

ఆయన సలహాలు అమూల్యం... ఆయన సూచనలు అద్భుతం... ఆయన మార్గం అనుసరణీయం, ఆచరణీయం... ఆయన సలహాలతోనే తాను ఇంతటి వాడినయ్యానని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణ రత్నం విద్యా సంస్థల వ్యవస్థాపకులు కె.వి.రత్నం గురించి చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లా కార్పొరేట్ విద్యా రంగానికి రత్నం, నారాయణలు రెండు కళ్ళు. రాష్ట్రంలోనే ఎంసెట్ కోచింగ్‌కు పునాది వేసింది రత్నం మాష్టారు అయితే దానిని దేశవ్యాప్తం చేసింది నారాయణ. ఈ విద్యాశిఖరాలు రెండూ ఈ నెల 1వ తేదీన ఒక చోట కలిసాయి. ఆరోజు నెల్లూరు, హరనాథపురంలోని 5వ వీధిలో జరిగిన రత్నం మెడికల్ అకాడమీ నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి క్రమశిక్షణతో ఎదగాలనుకునే వారికి రత్నం సారు రోల్‌మోడల్ అని చెప్పారు. ఆయన సూచనలు, సలహాలే జీవితంలో తనను ముందుకు నడిపించాయన్నారు. విద్యార్థులు బేసిక్స్‌కు, ఫండమెంటల్స్‌కు ప్రాధాన్యతనిచ్చినప్పుడే ఉన్నత స్థాయికి చేరుతారని, రత్నం విద్యాసంస్థల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు దేశ విదేశాలలో ప్రముఖ వైద్యులుగా రాణిస్తున్నారని అన్నారు. విద్యార్థులపై ఆయన చూపే ప్రత్యేక శ్రద్ధే వారి జీవితాలలో మంచి మార్పును తీసుకొస్తుందని నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణ, రత్నంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రత్నం విద్యాసంస్థల డైరెక్టర్ వేణుగోపాల్, జి.ఎం రామ్మూర్తి నాయుడు, నారాయణ విద్యాసంస్థల జి.ఎం వి.విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ అకాడమీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, పక్కన కె.వి.రత్నం, వేణుగోపాల్

# బిజిఆర్‌లో కొత్త సంవత్సర వేడుకలు



కరస్పాండెంట్ జె.వి.రెడ్డికి కేక్ తినిపిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఈ నెల 1వ తేదీన నెల్లూరులోని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో 2018 నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. విపిఆర్ ఫౌండేషన్ అధినేత, సేవాతపస్వి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీమతి ప్రశాంతిలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసి విద్యార్థినులతో కలిసి వేడుక జరుపుకున్నారు. విద్యార్థినులందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు, హోటల్ అతిథి గ్రాండ్ అధినేత యిమ్మడిశెట్టి సురేష్‌కుమార్, విద్యార్థినులకు వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. కళాశాల కరస్పాండెంట్ జె.వి.రెడ్డి సమక్షంలో నిర్వహించిన ముగ్గులు, పాటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి మృదుల, పూర్వ ప్రిన్సిపాల్ సన్నపరెడ్డి రాఘవరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వాకర్స్ దిగ్గజాలకు ఫ్రెండ్స్ సత్కారం



కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.మనోహార్‌రెడ్డి

వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా-2 ఉపాధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డిని, 203 డిస్ట్రిక్ట్ గవర్నర్ బి.మనోహార్‌రెడ్డిని నెల్లూరు, ఏ.సి స్టేడియం లోని ఫ్రెండ్స్ వాకర్స్ అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వర్లు, వారి కార్యవర్గసభ్యులు ఘనంగా సత్కరించారు. డిసెంబర్ 30వ తేదీన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్‌లను విస్తరించడానికి సుబ్బారెడ్డి, మనోహార్‌రెడ్డిలు చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి దొడ్ల జయరామ నాయుడు, కోశాధికారి పిట్ల రాజారావు, జాయింట్ సెక్రటరీలు ఎస్.సాయిసుబ్బారావు, కొండూరు సుబ్బారావు, డిప్యూటీ గవర్నర్ నలుబోలు బలరామయ్యనాయుడు, నరసింహా మూర్తి, పి.ఆంజనేయులు, శ్రీనివాసులు, డాక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# మౌజన్ హంతకులను శిక్షించాలి



ధర్నాలో మాట్లాడుతున్న నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్

రాజమహేంద్రవరంలో మౌజన్ ఫరూక్‌ను చంపినవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ వద్ద అవాజ్ నగర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు నెల్లూరు నగర శాసనసభ్యులు డా॥ పి.అనిల్‌కుమార్‌యాదవ్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా డా॥ పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అందరూ మతసామరస్యంతో మెలుగుతుంటారని, అలాంటిది ఎప్పుడూ ఈ రాష్ట్రంలో లేనివిధంగా రాజమండ్రిలోని మసీదులో ఒక మత గురువును దారుణహత్యకు గురి చేయడమే కాకుండా పవిత్ర గ్రంథాన్ని చించివేసి నానా రభస చేయడం బాధాకరమని, ఇలాంటివాటిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, తిరిగి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ దారుణానికి పాల్పడ్డ వ్యక్తిని గుర్తించినట్లుగా తెలిసిందని, ఆ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.డి. ఖలీల్‌అహ్మద్, నాయకులు ఎండి తారిక్‌అహ్మద్, ఫజల్, రవూఫ్, బాబాభాయ్ పాల్గొన్నారు.

### కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా

## అమరేంద్రనాథ్‌రెడ్డి


నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఆయన టి.పి.గూడూరు మండలం వరిగొండ పిహెచ్‌సి వైద్యాధికారిగా, కృష్ణపట్నం పోర్టు వైద్యునిగా పని చేస్తున్నారు. ఏడాదికాలంగా కార్పొరేషన్‌లో పూర్తిస్థాయి హెల్త్ ఆఫీసర్ లేదు. ఇన్‌ఛార్జ్‌లతోనే నెట్టుకొస్తున్నారు. ఎట్టకేలకు పూర్తిస్థాయి అధికారిని నియమించారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు



## 'ప్రభా'తం

# రోబో రాజకీయ షో



మంచి రాజకీయవేత్తలను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. అందులోనూ ఐహిక భోగాలకు దూరంగా ఉంటూ, ఆధ్యాత్మిక చింతనతో జీవించే రజనీ వంటి సూపర్‌స్టార్ రాజకీయాల్లోకి వస్తే, ప్రజలు తప్పకుండా ఆదరిస్తారు. నీతినిజాయితీలతో, మంచి లక్ష్యాలతో ముందడుగు వేస్తే రజనీకి రాజకీయరంగంలోనూ తిరుగుండదు. ప్రజా సంక్షేమమే ధ్యాసగా, శ్వాసగా కృషిచేస్తే తమిళనాట రజనీ పార్టీయే కాదు.. రజనీ చెప్పే ప్రతిమాటా సూపర్‌హిట్టే అవుతుంది.

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఎప్పుడూ ఒక సంచలనమే. ఆయన సినిమాలు ప్రజలను ఉర్రూతలూగిస్తూ ఎంతో సంచలనం కలిగించడం అందరికీ తెలిసిందే. ఇప్పుడు తమిళనాట రాజకీయాల్లోనూ రజనీ ఒక సంచలనమే. ఆయన చేసిన రాజకీయ ఆరంగేట్రం ప్రకటన కూడా ఒక పెద్ద కలకలమే. దాదాపు రెండు దశాబ్దాలుగా 'ఇదిగో వస్తున్నా.. అదిగో వచ్చేస్తున్నా'నంటూ అందరినీ ఊరిస్తున్న రజనీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చేశానంటూ తాజాగా ప్రకటించడంతో తమిళనాడులో కొత్తసంవత్సరం కొంగ్రొత్త రాజకీయపరిణామాలతో ఉత్కంఠభరితంగా ఉంది. తమిళ రాజకీయాలను ఊగించి శాసించే సత్తా రజనీకాంత్‌కు ఉందన్నది అందరికీ తెలిసిందే. అత్యంత ప్రజాదరణ, అశేష అభిమానగణం ఉన్న విఖ్యాత నటుడు రజనీ. గతంలో, సినీ హీరోగా ఉంటూ 1977లో తమిళనాడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన ఎం.జి రామచంద్రన్ తమిళప్రజలకు ఆరాధ్యదైవంగా నిలిచారు. అదేవిధంగా, 1991లో ప్రఖ్యాత సినీనటి జయలలిత తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉంటూ తమిళ రాజకీయాల్లో రాణించి ప్రజాహృదయాల్లో 'అమ్మ'గా తమదైన ముద్ర వేసుకున్నారు. జయలలిత మృతితో తమిళ రాజకీయాలు సంక్షోభంలో పడిపోయాయి. రోజుకోరకం రాజకీయాలు అక్కడ రాజ్యమేలాయి. ఇటీవల ప్రముఖ సినీహీరో కమల్‌హాసన్ కూడా తాను రాజకీయ రంగంలోకి వచ్చినట్లు ప్రకటించుకున్నారు. సినిమా రంగం ప్రజలను బాగా ప్రభావితం చేసే రంగం కనుక, ఆ రంగంలో పేరుప్రతిష్టలు సంపాదించుకున్నవారికి, రాజకీయరంగంలో రాణించడం పెద్ద కష్టమేమీ కాదు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 1982లో నటరత్న నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి ఆ తర్వాత కేవలం 9నెలల్లోనే అధికార పీఠాన్ని అధిష్టించగలిగారు. ప్రపంచఖ్యాతి పొందిన నటుడు అమితాబ్‌బచ్చన్ ప్రత్యేకించి సొంతపార్టీ పెట్టక పోయినా రాజకీయాల్లో ఆయన ప్రత్యేకత ఆయనదే. ప్రత్యేకించి తమిళనాడులో రాజకీయరంగంలోకి వచ్చిన తమిళనటులు శివాజీగణేశన్, విజయ్‌కాంత్, శరత్‌కుమార్ తదితరులు వెనుకబడినా, పలువురు ప్రముఖులు అటు సినీరంగంలోనూ, ఇటు రాజకీయరంగంలోనూ అత్యద్భుతంగా రాణించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. తమిళనాడులో డిఎంకె పార్టీని పెట్టి, ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన అన్నాదురై, ఆయన తర్వాత అధికారంలోకి వచ్చిన కరుణానిధి కూడా సినీరంగానికి చెందినవారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో, సూపర్‌స్టార్ రజనీ రాజకీయరంగంలోకి దిగడం తమిళనాట రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తోంది. తమిళనాడులో ఇప్పుడు ఎక్కడ విన్నా రజనీ రాజకీయాలపై చర్చే జరుగుతోంది. ఎక్కడబట్టినా రజనీ మాటలే ప్రతిధ్వనిస్తున్నాయి. 'దేవుడు శాసిస్తే..రజనీ పాటిస్తాడు'..అంటూ తన రాజకీయరంగ ప్రవేశంపై ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూవచ్చిన రజనీ, ఇప్పుడు తమిళనాడులో సొంత పార్టీ స్థాపించి, వచ్చే శాసనసభ ఎన్నికల్లో 234 స్థానాల్లోనూ పోటీ చేయనున్నట్లు ప్రకటించడంతో తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇక, రజనీ అభిమానులు ఎంతో ఉత్సాహంతో తమిళనాడంతా సందడి చేస్తున్నారు. 'బాషా..ఒక్కసారి చెప్తే వందసార్లు చెప్పినట్లు' అన్నట్లుగానే, రజనీ ఒక్క మాట చెప్తే చాలు ఆచరించేందుకు ఆయన అభిమానులు లక్షల్లోనే ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అందులోనూ ప్రజలకు మంచి చెయ్యడానికి, సమాజంలో మంచి మార్పు తేవడానికి తాను రాజకీయ రంగంలోకి వస్తున్నట్లు రజనీ ప్రకటించడం ప్రజలందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. నీతి, నిజాయితీ, మతసామరస్యంతో కూడిన ఆధ్యాత్మిక రాజకీయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళే లక్ష్యంతో రజనీ రాజకీయరంగంలో ప్రవేశించడం ఎంతైనా సంచలనమే. రజనీ రాజకీయ రంగప్రవేశం కంటే ఆయన ప్రసంగంలో పేర్కొన్న 'ఆధ్యాత్మిక రాజకీయం' ఇప్పుడు మరింత కలకలం సృష్టిస్తోంది. అందులోనూ 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అంటూ భగవద్గీతలోని శ్లోకాలను ఉదహరిస్తూ రజనీ ప్రసంగించడం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆధ్యాత్మిక భావనలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే రజనీ అంటే తమిళనాట ప్రజలకు ఎంతో అభిమానం కూడా. అష్టైశ్వర్యాలు ఉన్నప్పటికీ, నటనలో హిమాలయ శిఖరాలను అందుకుంటున్న రజనీ..వాస్తవ జీవితంలో మాత్రం ఒక యోగిగానే జీవిస్తూ, హిమాలయాలకు తరచుగా వెళ్తుండడం అందరికీ తెలిసిందే. కుల మతాల ఛాయలు ఏ మాత్రం లేని పారదర్శక ఆధ్యాత్మిక రాజకీయాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రజనీ అభిలషిస్తున్నారు. తన ప్రసంగంలోనూ ఆ మాటలే చెప్పారు కూడా. ప్రజాస్వామిక పంథాలో ప్రజలకు మంచి చేయడానికి తానిప్పుడు ముందుకు రాకపోతే ఆ అపరాధ భావన తనను జీవితాంతం వెంటాడుతుందని ఆయన ఆవేదన. ఏదేమైనా, మంచి వ్యక్తిత్వం, ఆధ్యాత్మికతత్వం ఉండే రజనీ మాటంటే ఆయన అభిమానులకు వేదవాక్కు. ఐహిక భోగాలకు దూరంగా ఉంటూ, ఆధ్యాత్మిక చింతనతో జీవించే రజనీ వంటి సూపర్‌స్టార్ రాజకీయాల్లోకి వస్తే, అన్ని వర్గాల ప్రజలు తప్పకుండా ఆదరిస్తారన్నది రాజకీయవర్గాలు ఘంటాపథంగా చెప్తున్నాయి. రజనీ వంటి ఆధ్యాత్మికవేత్త రాజకీయాల్లో ఉంటే తమిళనాట రాజకీయాలు మంచి దిశలో సాగుతాయన్నది విశ్లేషకుల భావన. మంచి రాజకీయవేత్తలను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారనడంలో ఎలాంటి సందేహం ఉండనక్కర లేదు. అందువల్ల అశేషప్రజానీకంలో తనకున్న అభిమానాన్ని ఎల్లవేళలా దృష్టిలో పెట్టుకుని, రాజకీయ రంగంలోనూ తనదైన శైలితో, నీతికి నిజాయితీకి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, మంచి లక్ష్యాలతో ముందడుగు వేస్తే రజనీకి రాజకీయరంగంలోనూ తిరుగుండదు.

తాను చెప్తున్న మాటలను ఆచరించే చూపే ధీరత్వం పెంపొందించుకుని, ప్రజల సంక్షేమమే ధ్యాసగా, శ్వాసగా నిరంతరం కృషి చేస్తే తమిళనాట రజనీ పార్టీయే కాదు, రజనీ చెప్పే ప్రతిమాటా సూపర్‌హిట్ అవుతుందని వేరే చెప్పనక్కరలేదు.

# గీతాంజలిలో సాంకేతిక అవగాహన సదస్సు



సదస్సుకు హాజరైన విద్యార్థులు



సదస్సులో పాల్గొన్న ముఖ్యఅతిథులు

గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గత నెల 30న సిఎస్‌ఇ విభాగం, ఐసిటి అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో ఎడబ్ల్యుఎస్, ఇండస్ట్రీ ఎక్స్‌సెక్టేషన్స్ అనే అంశంపై తృతీయ, ఫైనల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నైకి చెందిన బహవన్ సైబర్ టెక్ సంస్థ చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్ చంద్రన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ కోర్సులలోని ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలని, కేవలం ఐ.టి రంగంలోనే కాక ఇతర కోర్ రంగాలలో కూడా ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, కోర్ రంగాలలో ప్రావీణ్యత అనుభవం సాధిస్తే ఐటి రంగంలో ఉన్నత స్థానాలలో స్థిరపడవచ్చని తెలిపారు. మరో గౌరవఅతిథి, చెన్నైకి చెందిన వర్చుసా పొలారిస్ సంస్థ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ భరత్‌మోహన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కాన్ఫరెన్స్, కమ్యూనికేషన్, ఆటిట్యూడ్, ఆప్రిట్యూడ్, బేసిక్స్ అనే అయిదు అంశాలపై ఆధారపడి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విశిష్ట అతిథి ఐసిటి సంస్థ రిలేషన్స్ మేనేజర్ శ్రీరామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాసంస్థలు పరిశ్రమల అనుసంధానంలో ఐసిటి సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.సుబ్బారావు, సిఎస్‌ఇ విభాగాధిపతి డా॥ వై.జాహ్నవి, కార్యక్రమ సమన్వయకర్త డా॥ మదన్‌కుమార్, అధ్యాపక సిబ్బంది, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.దినకర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మెడికల్ డైరీ ఆవిష్కరణ

ఏపి ఎంపిహెచ్‌ఇఓ అండ్ సిహెచ్‌ఓ అసోసియేషన్ వారు రూపొందించిన 2018 డైరీని ఈ నెల 1వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వరసుందరం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండ్లూరి విల్సన్, జిల్లా అధ్యక్షులు పి.పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి పి.నారాయణరావు, కోశాధికారి పూర్ణచంద్రరావు, ఎన్‌జిఓ నాయకులు ఆంజనేయవర్మ తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న డాక్టర్ వరసుందరం




## మంచి పని చేసారు

ఆంగ్ల సంవత్సరానికి అర్ధరాత్రి సమయాలలో దేవాలయాలను తెరవకుండా మంచి పని చేశారు. గుళ్ళు తెరవడానికి, మూయడానికి ఒక సమయం, ఒక పద్ధతి ఉంటుంది. నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధరాత్రి గుళ్ళను తెరచి వాటిని వ్యాపార మయం చేస్తున్నారు. ఇంగ్లీష్ క్యాలెండర్‌ను పాటించడంలో తప్పులేదు. అయితే దాని కోసం నానా హంగామా చేయాల్సిన పనిలేదు. తాగి తందనాలాడడానికి తప్ప ఆంగ్ల సంవత్సర వేడుకలలో వేరే ఉద్దేశ్యమే లేదు. ఈసారి అర్ధరాత్రి గుళ్ళు తీయకుండా దేవాదాయ శాఖ మంచి పని చేసింది.

**సి.రాజీవి, నెల్లూరు.**

## అన్నీ కడుపుకొట్టే పనులే!

తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక కొత్తగా ఉపాధి అవకాశాల మాటెలా వున్నా ఏదో ఒక పని చేసుకు బ్రతుకుతున్న వారి పొట్ట కొట్టడం మాత్రం చేస్తోంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా వేలసంఖ్యలో వున్న డాక్యుమెంట్ రైటర్లు, ఆర్టీఏ ఏజంట్ల కడుపుకొట్టారు. ఇప్పుడు ఏపి ఫైబర్ అని చెప్పి వేలసంఖ్యలో వున్న కేబుల్ ఆపరేటర్ల మెడ మీద కత్తిపెట్టారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు చాలావున్నాయి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా పారిశ్రామికీకరణ, ఐటి విస్తరణ వంటి వాటికి చర్యలు తీసుకోవాలి. రైతులకు ఋణాలు, సాగునీళ్లు అందించే ప్రయత్నాలు చేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలకు పూర్తిస్థాయిలో విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలి. ప్రజలకు ఏం అవసరమో అది చూడాలిగాని, అనవసరమైన పనులకు ప్రభుత్వం ఎందుకు పోతున్నట్లు?

**పాలిజర్ల ఉమాశంకర్, నెల్లూరు.**

## చీటికి మాటికి మారిస్తే ఎలా?

నెల్లూరు కార్పొరేషన్‌కు ఏ కమిషనర్ వచ్చినా పట్టుమని పది నెలలు కూడా పనిచేయడం లేదు. వివిధ రాజకీయ కారణాలతో వారిని బదిలీ చేస్తున్నారు. ఏ అధికారి కూడా నగరం మీద అవగాహన తెచ్చుకునే లోపే బదిలీ చేస్తుండడం విచారకరం. కమిషనర్‌లను ఇలా మార్చుకుంటూ పోతే నెల్లూరు అభివృద్ధి జరిగినట్లే!... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క కమిషనర్ కూడా కనీసం సంవత్సరమన్నా ఉంచలేదు. ఇలా తమ స్వార్థం కోసం కమిషనర్లను మార్చుకుంటూపోతే నగరాభివృద్ధికి పెద్ద అవరోధమవుతుంది.

సి.కౌశిక్, నెల్లూరు.

- కొత్త సంవత్సరం వేడుక

# క్రొంగొత్తగా కోటంరెడ్డి



దివ్యాంగునికి స్వీటు బాక్సు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి

సాధారణంగా కొత్త సంవత్సరం అంటే దండలు, స్వీట్ ప్యాకెట్లు, పండ్లు పట్టుకుని నాయకుల ఇళ్లకు కార్యకర్తలు, ప్రజలు పరుగులు తీస్తుంటారు. తమ నాయకుడిని కలిసి శుభాకాంక్షలు చెప్పి వస్తుంటారు. కాని, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆ పద్ధతిని రివర్స్ చేశారు. ఆయనే జనవరి 1వ తేదీన జనం వద్దకు వెళ్ళి, వాళ్ళ తలుపులు తట్టి స్వీటు ప్యాకెట్లు అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ పరిణామంతో ప్రజలు సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

ప్రతిఏటా కూడా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కొత్త సంవత్సర వేడుకలను సేవా దృక్పథంతో జరుపుకుంటుంటారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక గత మూడేళ్లుగా ఆయన హంగూ ఆర్భాటాలతో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోలేదు. పండ్లు, పూలదండలు, స్వీటు ప్యాకెట్లు తనకు తేవొద్దని, ఆ డబ్బును అనాధశరణాలయాలు, వృద్ధాశ్రమాలలో ఖర్చు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం మాత్రం 'మన ఎమ్మెల్యే మన ఇంటికి' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రతి ఇళ్లు తిరుగుతున్న ఆయన 1వ తేదీ కొండాయపాళెం హరిజనవాడ, నక్కలగుంట, గంగోత్రి నగర్, దొమ్మరపాలెంలో ఇళ్లిల్లు తిరిగారు. ప్రజలను పలుకరిస్తూ వారికి స్వీట్‌ప్యాకెట్లు అందించి శుభాకాంక్షలు తెలుపుతూ వారితోనే నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు.

జీవితంలో సాధించిన విజయాలకు...
జీవితంలో చేసిన సేవలకు...

# జీవితసాఫల్య పురస్కారం

## డాక్టర్ సిఎంకె కీర్తి కిరీటంలో మరో కలికితురాయి



ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు చేతులమీదుగా జీవితసాఫల్య పురస్కారాన్నందుకుంటున్న ప్రొ॥ డా॥ సి.ఎం.కె.రెడ్డి

మనిషిగా పుట్టడం, మనిషిగా మన కోసం మనం బ్రతకడం కోసం కాదు మానవ జన్మ. మన కోసం మనం కాదు, నలుగురి కోసం మనం. నలుగురికీ సాయపడేలా మన జీవిత పయనం అనే మార్గాన్ని అనుసరించే వ్యక్తి తమిళనాట తెలుగు తేజం, ఆలిండియా తెలుగు ఫెడరేషన్ అధ్యక్షుడు, నెల్లూరీయుడు ప్రొఫెసర్ డాక్టర్ సి.ఎం.కె.రెడ్డి. చెన్నైలో వుంటూ తెలుగు వాణికి బాణి కట్టి వినిపిస్తున్న నెల్లూరు ముద్దుబిడ్డ. వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు అమోఘం. తన వృత్తిలోనే కాదు, తమిళనాడులో వుంటున్న తెలుగువారి సమస్యల పరిష్కారానికి ఆయన చేయని ప్రయత్నమంటూ లేదు. ఇన్నేళ్ళ సర్వీసులో ఆయనను ఎన్నో పురస్కారాలు, సత్కారాలు వరించాయి.

ఆ క్రమంలో భాగంగానే డిసెంబర్ 30వ తేదీన కలకత్తాలోని కెపిసి మెడికల్ కాలేజీలో జరిగిన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఫ్రం ఇండియా(ఏఏపిఐ) గ్లోబల్ హెల్త్‌కేర్ సమ్మిట్-2017 సదస్సులో ఆయనను లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా డాక్టర్ సి.ఎం.కె. ఈ సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి తన ప్రసంగంలో వైద్యుడిగా, తెలుగువాడిగా తమిళనాడులో డాక్టర్ సి.ఎం.కె. అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రవాస భారతీయ వైద్యులందరూ తమ గ్రామాలలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషిచేయాలని, ఆరోగ్య భారత్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో అంతర్జాతీయ స్థాయి వైద్య ప్రమాణాలను అభివృద్ధి పరచడానికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమబెంగాల్ గవర్నర్ కేశరినాథ్ త్రిపాఠి, బెంగాల్ మంత్రి అరూప్‌రాయ్, ఏఏపిఐ అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌సమదార్, ఛైర్మెన్ డాక్టర్ అశోక్‌జైన్, అమెరికాలో వున్న వెయ్యిమంది దాకా భారతీయ వైద్యులు పాల్గొన్నారు.

# నగరమేమో ఇలా... మార్చుకుంటూ పోతే ఎలా?

***రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నెల్లూరోడు... నెల్లూరు నగరాన్ని అన్నింటా ముందు నిలపాలనుకుంటున్నాడు. నగరంలో ఏ పని చేయాలన్నా సమర్ధుడైన అధికారులుండాలి. వారిచేత పనిచేయించుకోవాలి. అవినీతి అధికారులను ఆరు నెలలకు కాదు, ఆరురోజులకే బదిలీ చేసినా ఇబ్బంది లేదు. కాని నిజాయితీగా, నిఖార్సుగా పనిచేసుకుంటున్న వారిని చీటికి మాటికి బదిలీ చేసుకుంటూ పోతేనే చేసే పనుల్లో గందరగోళం నెలకొంటుంది.***



నెల్లూరు నగరం అసలే గందరగోళంగా వుంది. ఎక్కడ చూసినా ఆక్రమణలు... ఇరుకు రోడ్లు... విపరీతమైన ట్రాఫిక్... పందులు, దోమలతో నరక యాతన. భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ల పనులతో ధ్వంసమైన రోడ్లతో ఇక్కట్లు. అధ్వాన్నపు పారిశుద్ధ్యం... కొండలా పేరుకుపోయిన పన్ను బకాయిలు... ఒక ఆఫీసర్‌కు వీటి మీద అవగాహన రావాలన్నా, వీటిని పరిష్కరించే మార్గాలు దొరకాలన్నా కొంత సమయం పడుతుంది. వచ్చిన ఆఫీసర్లు కరెక్ట్‌గా రూటు తెలుసుకుని పని మొదలుపెట్టీ పెట్టగానే బదిలీ చేసి పడేస్తున్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ మళ్ళీ వీటన్నింటిని కనుక్కుని పని మొదలుపెట్టేసరికి ఇంకొంత సమయం పడుతుంది.


అసలు మూడున్నరేళ్ల కాలంలో ఆరు మంది కమిషనర్లను మార్చడం ఏమిటి? ఎక్కడ లోపం వుంది? మున్సిపల్ మంత్రిగా నారాయణకే ఇది సవాల్. తన సొంత కార్పొరేషన్‌లో గట్టి కమిషనర్‌ను వేసుకుని నిలబెట్టుకోలేని మంత్రి ఇతర మున్సిపాల్టీలను ఎలా అభివృద్ధి చేయగలడన్న ప్రశ్న వస్తుంది. అసలు కమిషనర్లను ఎందుకు బదిలీ చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదు. కమిషనర్‌గా ఢిల్లీరావు బాగానే పనిచేస్తున్నాడు. క్లీన్ అండ్ గ్రీన్‌పై శ్రద్ధ పెట్టాడు. పార్కులు అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిచ్చి పని చేస్తున్నాడు. మున్సిపల్ మొండి బకాయిలను ముక్కు పిండి వసూలు చేయిస్తున్నాడు. కార్పొరేషన్‌లో ఎంతో కాలం నుండి జరుగుతున్న అక్రమాలకు కళ్ళెం వేసాడు. నెల్లూరు నగరాన్ని అందంగా కనిపించేలా చేయాలనే ఉద్దేశ్యంతో పలు ప్రాంతాలలో గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్‌లు వేయించారు. కమిషనర్‌గా ఆయన పనిలో వేగం పెంచే సమయంలో బదిలీ వేటు వేసారు. మున్సిపల్ మంత్రి ఇలాకాలోనే ఇలా ఉత్తి పుణ్యానికి కమిషనర్లను మార్చుకుంటూ పోతే మున్సిపల్ మంత్రికే చెడ్డపేరొస్తుంది. అధికార వర్గాలలో కూడా నెల్లూరు కార్పొరేషన్‌పై చెడు అభిప్రాయం ఏర్పడుతుంది.











## ముఖ్యమంత్రి వస్తున్నాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 6వతేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారు. 5వ విడత 'జన్మభూమి – మా ఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది.

## కోటంరెడ్డి ఛాయ్‌పే చర్చ!

ప్రజాబాటలో అలుపులేకుండా తిరుగుతున్న నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 2017 సంవత్సరం ఆఖరిరోజు పొద్దున ఒక అరగంట సేద తీరారు. మాగుంట లే అవుట్‌లోని సెలబ్రేషన్స్ టిఫిన్ సెంటర్ వద్ద లెక్చరర్స్ కాలనీ వాకర్స్‌తో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా వారితో కొద్దిసేపు ముచ్చటించారు.



లెక్చరర్స్ కాలనీ వాకర్స్‌తో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి

## నెల్లూరు కబుర్లు

## పండక్కి మంత్రులు

సూళ్ళూరుపేట కేంద్రంగా ఈ నెల 7, 8, 9తేదీలలో జరిగే పక్షుల పండుగ కోసం రాష్ట్ర మంత్రులు పలువురు హాజరుకానున్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావులతో పాటు జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పి.నారాయణలు పక్షుల పండుగ ప్రారంభోత్సవానికి రానున్నారు.

## గుళ్ళను చుట్టేస్తున్న ఉషమ్మ

భారత ఉప రాష్ట్రపతి యం. వెంకయ్యనాయుడు సతీమణి శ్రీమతి ఉషమ్మ జిల్లాలోని పలు దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం కావడంతో ఆమె దేవాలయాలను సందర్శిస్తున్నారు. పెంచలకోన, నరసింహకొండ, జొన్నవాడ కామాక్షమ్మ, నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం, మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, అయప్ప దేవాలయాలతో పాటు మరికొన్ని దేవాలయాలను ఆమె సందర్శించి పూజలు చేస్తున్నారు.



గోపూజ చేస్తున్న ఉషమ్మ

## ఇంతై అంతైన ఇంతియాజ్



జిల్లా జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ హోదా పెరిగింది. జాయింట్ కలెక్టర్ నుండి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌గా జాయింట్ సెక్రటరీ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయనను కలెక్టర్‌గా కూడా నియమించవచ్చు. త్వరలోనే ఆయనను కలెక్టర్‌గా ఇంకో జిల్లాకు పంపించే అవకాశాలు కూడా వున్నాయి. గతంలో నెల్లూరు డివిజన్ కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన ఆయన 2015 జనవరి 8న జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 8వ తేదీతో జేసీగా ఆయనకు మూడేళ్ళు నిండుతాయి. ఎలాంటి వివాదాలకు తావులేకుండా సమర్ధవంతంగా పని చేసుకుంటూ వచ్చారు. కొద్దిరోజుల్లోనే ఇంతియాజ్‌ను కలెక్టర్‌గా చూడబోతున్నాం.

## పకడ్బందీగా చేసారు...



భక్తులతో పోటెత్తిన శ్రీ రంగనాథస్వామి ఆలయం

నెల్లూరు రంగనాయకుల పేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. ఉత్తర శ్రీరంగంగా ఈ దేవాలయం ఎంతో ప్రసిద్ధి. నెల్లూరులో వుండే మనకు ఈ గుడికి పోవాలంటే ఒళ్ళు బరువు. దగ్గరలో వున్న ఏదో ఒక సాయిబాబా గుడికిపోయి మన భక్తిని చాటుకుంటుంటాం. కాని ఇతర జిల్లాల నుండేకాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు నెల్లూరు కొచ్చి రంగనాథస్వామిని దర్శించుకునిపోతుంటారు. ఈ దేవాలయంలో ప్రత్యేకత ఏంటంటే సంవత్సరంలో 364రోజులు భక్తుల కోసం రంగనాథుడు ఎదురు చూస్తుంటారు. ఒక్క వైకుంఠ ఏకాదశి రోజున మాత్రం స్వామికి ఊపిరి తిరగనంతగా భక్తులు పోటెత్తి వస్తుంటారు.

డిసెంబర్ 29వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా రంగనాథస్వామి దేవాలయం భక్తులతో పోటెత్తింది. ఉత్తర ద్వారం గుండా భక్తులు శ్రీదేవి భూదేవి సమేత రంగనాథుడిని దర్శించి తరించారు. వివిఐపి పాస్‌లను తీసేసి పాలకమండలి 116రూపాయల టిక్కెట్లను ప్రత్యేకంగా పెట్టింది. దీంతో వివిఐపిల తాకిడి తగ్గి సాధారణ భక్తులకు ప్రాధాన్యత పెరిగింది. వివిఐపిల పేరుతో ఎవరంటే వాళ్ళు లోపలకు దూరకుండా పోలీసులు గట్టిగానే పనిచేశారు.

## అభివృద్ధికి మోడల్‌గా 12వ డివిజన్

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 12వ డివిజన్‌ను అభివృద్ధికి రోల్‌మోడల్‌గా చేస్తానంటున్నాడు ఆ డివిజన్ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి. డిసెంబర్ 30వ తేదీన డివిజన్‌లోని వావిలేటి పాడులో 25లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మయూర్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే అందరికీ 12వ డివిజన్ గుర్తుకువచ్చేలా ఈ డివిజన్‌ను తీర్చిదిద్దుతానన్నారు. త్వరలో 70లక్షలతో ధనలక్ష్మీపురం నుండి వావిలేటిపాడుకు తారురోడ్డు, 40లక్షలతో రెండు సిమెంట్‌రోడ్లు, గ్రామంలో స్కూల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి, రఘురామిరెడ్డి, షాను, రాజు, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, గౌస్, రాము పాల్గొన్నారు.



డ్రెయిన్ పనులను ప్రారంభిస్తున్న ఆనం రంగమయూర్

## సేవకు సత్కారం



పాత కార్యవర్గాన్ని సత్కరిస్తున్న వాకర్స్ సభ్యులు

2016-17 సంవత్సరానికి నెల్లూరు ఏసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా సేవలందించిన ఏలూరు రంగారావును, కార్యదర్శి స్వర్ణ రమేష్ బాబును, కోశాధికారి పొన్న రవిచంద్రను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డిసెంబర్ 31వ తేదీన స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది ఏసి స్టేడియం వాకర్స్‌ను అన్ని రంగాల్లో ముందు నిలిపారని, వాకర్స్ ఇంటర్నేషనల్‌లోనూ ఎన్నో అవార్డులు సాధించారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కిలారి తిరుపతినాయుడును, కార్యదర్శిగా గుడిగుంట వేణుగోపాల్‌ను, కోశాధికారిగా సత్యనారాయణలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నలుబోలు బలరామయ్యనాయుడు, డాక్టర్ అంకిరెడ్డి, రాఘవేంద్రషెట్టి, డాక్టర్ సత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం వేడుకలకు దూరంగా నెల్లూరు పోలీస్

జనవరి 1 మనకు కొత్త సంవత్సరం కాదు, మనం ఘనంగా జరుపుకోవాల్సిన పనిలేదు అన్న సనాతన ధర్మ సిద్ధాంతులు చెప్పే మాటలను నెల్లూరు జిల్లా పోలీసులు ఈసారి తూ.చ తప్పకుండా పాటించారు. ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీ నాడు క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది ఎస్పీని మొదలుకొని ఎస్ఐ దాకా వివిధ స్థాయిల అధికారుల వద్దకు పోటెత్తినట్లు వస్తుంటారు. బొకేలు, స్వీట్ బాక్స్‌లు, పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు చెబుతుండేవాళ్ళు. ప్రస్తుత ఎస్పీ రామకృష్ణ ఆ పద్ధతికి తెర దించారు. కొత్త సంవత్సరం పేరుతో శుభాకాంక్షలు చెప్పడానికి ఎవరూ తన వద్దకు రావద్దని, అలాగే పోలీసుశాఖలోని ఇతర అధికారుల వద్దకూ వెళ్ళొద్దని ఆదేశాలు జారీ చేసారు. సెట్ కాన్ఫరెన్స్‌లో కూడా ఈ విషయాన్ని నొక్కి చెప్పడంతో ఎస్పీ సంగతి తెలిసిన అధికారులు సైలెంట్ అయ్యారు. దీంతో పోలీసుల్లో కొత్త సంవత్సరం జోష్ కనిపించలేదు.

## సాయిదర్బార్‌లో నూతన సంబరాలు



నెల్లూరు, బాలాజీ నగర్ - పద్మావతి నగర్‌లో వున్న శ్రీ సాయి దర్బార్ అద్దాల మందిరంలో నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించారు. 1వ తేదీన ఉదయం కాకడ హారతి, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సాయినామ సంకీర్తన, కంచి కామకోటి పీఠ విద్వాంసులచే నాదస్వర మంగళవాయిద్య కచేరి, శిరిడి హారతి, సాయం సంధ్య హారతి, సామూహిక విష్ణుసహస్ర పారాయణం, శ్రీసాయి సచ్చరిత్ర పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి పల్లకీ ఉత్సవం, ఊంజల్ సేవ, సాయిదర్బార్ భక్తబృందంచే పండరి భజన, కోలాటాలు నిర్వహించారు. మందిరానికి వచ్చిన భక్తులకు బాబా చిత్రపట క్యాలెండర్, తీర్థప్రసాదాలు అందజేశారు. మందిరం నిర్వాహకులు మధుసాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ జరిగాయి.

## వైయస్సార్‌సిపి యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేఘనాథ్‌సింగ్



వైయస్సార్‌సీపీ అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరురూరల్ నియోజకవర్గానికి చెందిన బెజవాడ మేఘనాథ్‌సింగ్‌ను పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గత నెల 31న ఒక ప్రకటన విడుదల చేసింది.

• కొత్త సంవత్సర కోలాహలం

# తాగారు... గాల్లో తేలారు!



మన పండుగ కాకున్నా, మన సంస్కృతి కాకున్నా జనం జనవరి 1 కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకున్నంత ఘనంగా ఇంకే పండుగ జరుపుకోవడం లేదు. మన సంవత్సరం కాదు, మన క్యాలెండర్ కాదని, దానిని పండుగలా జరుపుకోవద్దని కొన్ని సంస్థలు విస్తృత ప్రచారం చేస్తున్నా డిసెంబర్ 31వ తేదీ రాత్రి జోష్ తగ్గడం లేదు. సంస్కృతి, సాంప్రదాయాలను ఈసారి దేవాలయాల విషయంలో మాత్రం ఖచ్చితంగా పాటించారు. దేవాదాయశాఖ ఆదేశాల మేరకు 31వతేదీ అర్ధరాత్రి గుళ్ళను తెరవలేదు. సాంప్రదాయ వేళలు పాటించారు. దేవాదాయ శాఖ పరిధిలో లేని సాయిబాబా మందిరాలలో కొన్నింటిని మాత్రం తెరిచారు.

ఇక నూతన సంవత్సరం అంటే మొదటి ప్రాధాన్యత మద్యం అమ్మకాలకే! ఈ విషయంలో నోట్ల రద్దు, జిఎస్టీ ఎఫెక్ట్‌లు పెద్దగా కనిపించలేదు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31వ తేదీ రాత్రి 7.50 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయి. బార్లు, వైన్‌షాపుల వద్ద ఎక్కడచూసినా మందుబాబుల కోలాహలమే కనిపించింది. మద్యం బాబుల మూలంగా ఎటువంటి ఆగడాలు జరుగకుండా చూసేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కొత్త సంవత్సరం సందర్భంగా బేకరీ, స్వీట్స్, ఫ్రూట్స్, రెస్టారెంట్ల వ్యాపారాలు జోరుగా జరిగాయి.

# నిప్పు... ఉప్పు...



• లోకేష్ వద్ద కోవూరు పంచాయితీ

**కోవూరు నియోజకవర్గం కేంద్రంగా ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అదే పార్టీ నాయకుడు పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డిల మధ్య రేగిన విభేదాలు తారాస్థాయికి చేరినట్లుగా తెలుస్తోంది. విభేదాలు తెరకెక్కడంతో ఈ పంచాయితీ ఐ.టి మంత్రి నారా లోకేష్ దాకా వెళ్ళినట్లు సమాచారం.**

కోవూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీలో పోలంరెడ్డి, పెళ్ళకూరు వర్గాలు నిప్పు, ఉప్పు అన్నట్లుగా వున్నాయి. 2014 ఎన్నికలప్పుడు ఇరువురు కలిసే పనిచేసినా ఆ తర్వాత దూరం పెరిగింది. 2014 ఎన్నికలకు ముందు పోలంరెడ్డి కాంగ్రెస్ నుండి రావడం, ఆయనతో పాటు అనుచరులు వచ్చి తెలుగుదేశంలో చేరడం జరిగింది. పోలంరెడ్డి ఎమ్మెల్యే కావడం, తెలుగుదేశం అధికారంలోకి రావడంతో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి వచ్చిన తన అనుచరులకే పోలంరెడ్డి ప్రాధాన్యతినిచ్చుకుంటూ వచ్చాడు. దీంతో నియోజకవర్గంలోని అయిదు మండలాలలో కూడా ఎమ్మెల్యే బ్యాచ్, ఎమ్మెల్యే యాంటీ బ్యాచ్‌లు తయారయ్యాయి. ఈ వ్యతిరేక గ్రూపులన్నీ పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి పక్కన చేరాయి. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఒక వర్గం తయారైంది. దీంతో పెళ్ళకూరు 2014లో వదులుకున్న సీటును ఈసారైనా చేజిక్కించుకోవాలనే పంతంతో నియోజకవర్గంలో పర్యటనలు మొదలుపెట్టాడు. ఎమ్మెల్యేకు సంబంధం లేకుండా నాయకులను కార్యకర్తలను కలుసుకోసాగాడు. దీనిపై ఎమ్మెల్యే పోలంరెడ్డి వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళింది. ఇటీవలే ఐ.టి మంత్రి నారా లోకేష్ పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి పిలిపించుకుని మాట్లాడాడని సమాచారం. అలాగే సమన్వయ కమిటి సమావేశంలో కూడా ఇన్‌ఛార్జ్ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రలు పెళ్ళకూరుతో ఈ విషయమై చర్చించారని సమాచారం. అయితే ఎవరు పిలిచి మాట్లాడినా వచ్చే ఎన్నికల్లో కోవూరు నుండి పోటీచేసే తీరుతానని, ఈ వైఖరిలో ఎలాంటి మార్పు వుండదని పెళ్ళకూరు ఘంటాపథంగా చెబుతున్నాడు.

పోలంరెడ్డి – పెళ్ళకూరుల మధ్య విభేదాలకు కొత్త సంవత్సరం వేడుకలు కూడా ఆజ్యం పోసాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పెళ్లకూరుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ భారీఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నెల్లూరులోని పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన కొత్త సంవత్సర వేడుకలకు కోవూరు నియోజకవర్గం నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇదంతా కూడా పోటీకి నేను సిద్ధంగా వున్నానని పెళ్ళకూరు సంకేతాలు పంపడమే! మరి నిప్పు మీద ఉప్పు వేస్తే మండుతున్నట్లుగా వున్న కోవూరు టీడీపీ లీడర్స్ విబేధాలను అధిష్టానం ఏ తీరులో పరిష్కరిస్తుందో చూడాలి.

# కాంగ్రెస్‌కు యువరక్తాన్ని ఎక్కించండి



సభలో ప్రసంగిస్తున్న పనబాక కృష్ణయ్య, పక్కన వరప్రసాద్

నెల్లూరుజిల్లాలోని యువత కాంగ్రెస్ వైపు మరలేలా అందరూ కృషి చేయాలని, పార్టీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో చేయించాలని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ పిలుపునిచ్చారు. గత నెల 30న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పనబాక కృష్ణయ్య ఆధ్వర్యంలో నెల్లూరు ఇందిరాభవన్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 46 మండలాల యువజన కాంగ్రెస్ ప్రధాన నేతలతో పాటు జిల్లా ప్రధాన నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ అని, ఎందరో త్యాగధనులు ఇందులో పని చేశాని, ఇలాంటి పార్టీలో సభ్యత్వం కోసం యువత ముందుకు రావాలని కోరారు. ఈ నెల 5న యువజన కాంగ్రెస్‌కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను ప్రకటిస్తారని, జిల్లా నుంచి 50వేల మంది సభ్యులను నమోదు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షులు పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో మంచి నాయకత్వ పటిమ కలిగిన యువకులు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతా వెంకట్రావ్‌యాదవ్, సి.వి.శేషారెడ్డి, చేవూరు దేవకుమార్‌రెడ్డి, చెంచలబాబుయాదవ్, రఘురామ్ ముదిరాజ్, పత్తి సీతారాంబాబు, బాలసుధాకర్ పాల్గొన్నారు.

# ఎంఎస్ఆర్ సేవాసమితి క్యాలెండర్లు



నెల్లూరు మాగుంట శరత్‌చంద్రారెడ్డి సేవాసమితి పేరు మీద 2018 క్యాలెండర్లు, డైరీలను ఇటీవల సేవా సమితి వ్యవస్థాపకులు మాగుంట శరత్‌చంద్రారెడ్డి(చందు) ఆవిష్కరించి మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో 2017లో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని, 2018లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పదివేల క్యాలెండర్లను రెండువేల డైరీలను నెల్లూరు నగరంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.లెక్కిన్‌రెడ్డి, దానా మహేష్, జి.నాగేంద్ర, కె.అశోక్, రహీం, మనోజ్, రాఘువేంద్రరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

# టోల్ అంటే తోలు తీస్తాం..

## బీజేపీ నాయకుడి దూకుడు

జాతీయ రహదారిపై టోల్ గేట్ల వద్ద విఐపి వాహనాలకు మాత్రమే ఎమర్జెన్సీ గేటులో అనుమతి వుంటుంది. ఇక అంబులెన్స్‌లు, పోలీసు వాహనాలను కూడా ఈ లైన్‌లో అనుమతిస్తుంటారు. ఇటీవలవరకు ఎంపీలు, ఎమ్మెల్సీల స్టిక్కర్లు జెరాక్స్‌లు పెట్టుకుని చాలామంది ఎమర్జెన్సీ గేటు గుండా వెళ్ళేవాళ్ళు. ఈమధ్య జెరాక్స్ స్టిక్కర్లు వున్న వాహనాలను ఆ గేటు గుండా అనుమతించడం లేదు. టోల్‌గేట్ల వద్ద కేవలం సిబ్బంది మాత్రమే వుంటారు. వాళ్ళ యాజమాన్యం ఎక్కడో వుంటుంది. వీళ్ళపాటికి వీళ్ళు ఎమర్జెన్సీ గేటులో వచ్చిన వారందరికీ గేట్లు ఎత్తుతుంటే వాళ్ళ ఉద్యోగాలకే ఎసరొస్తుంది. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద డిసెంబర్ 30వ తేదీ జరిగిన జాతీయ నాయకుల అధికార పైత్యానికి పరాకాష్టగా నిలుస్తుంది. గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో పాల్గొనడానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి తన అనుచరులతో కలిసి అయిదు కార్లలో నెల్లూరు నుండి బయలుదేరారు. వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఫ్రీ గేటు గుండా వీళ్ళు వెళ్ళే ప్రయత్నం చేశారు. అయితే వీళ్ళ కార్లకు పాస్‌లు లేని కారణంగా అక్కడి సిబ్బంది గేట్లు ఎత్తలేదు. పాస్‌లు లేని కారణంగా ఆ దారి గుండా అనుమతించలేమని చెప్పారు. దీంతో వెనుకకార్లలో వున్న సురేష్‌రెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. రేయ్... మా నాయకుడు వస్తే గేట్లు ఎత్తరా... మా నాయకుడు వస్తే ఎత్తని గేటు అసలు ఉండడానికే వీళ్ళేదంటూ గేటును విరగ్గొట్టి కౌంటర్ అద్దాలను పగులగొట్టారు. కొన్ని నిముషాల పాటూ అక్కడ నానా భీభత్సం సృష్టించి వెళ్ళిపోయారు. టోల్‌ప్లాజా సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి మీద, ఆయన అనుచరుల మీద వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. నాయకుల మాట, ప్రవర్తన పదిమందికి ఆదర్శంగా వుండాలి. ఎదుటివారి సమస్యలను కూడా అర్థం చేసుకోగలిగివుండాలి. ఇలాంటి చిన్నచిన్న తగాదాలతో ఎంతో సీనియార్టీ వున్న నాయకులు కూడా ప్రజల దృష్టిలో చులకనైపోతారు.



# అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్, ఛైర్‌పర్సన్ దేవసేన, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తోందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గూడూరు పట్టణం పురపాలక సంఘం పరిధిలోని 1, 2, 3, 4 వార్డుల్లో మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన, కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జన్మభూమి మా ఊరు ప్రతిజ్ఞను అందరూ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్‌కుమార్, ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ ప్రజల ముందుకు ప్రభుత్వం వచ్చి సమస్యలను పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్టీలతో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్‌కార్డు, పింఛన్, ఇళ్ళు మంజూరు చేసేలా, ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే వైద్యం బిల్లు పెడితే సీఎం సహాయనిధి నుంచి నగదును మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిడిపిఓ ఉమామహేశ్వర్, ఎస్.ఐ నరేష్, కౌన్సిలర్లు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, విజయమ్మ, రమీజా, సూర్జహాన్, గిరిబాబు, రమేష్, చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సోమిశెట్టి చెంచురామయ్య



# గూడూరు డివిజన్ వార్తలు

## ప్రజలకు సేవ చేస్తే...

# ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది



ఎం.వి.రమణయ్య దంపతులను సన్మానిస్తున్న బ్యాంకు చీఫ్ మేనేజర్ నరేంద్రబాబు

ప్రతిఒక్కరూ ప్రజలకు చేయూతగా ఉండి సేవలను చేస్తే ఎప్పటికీ గుర్తించుకుంటారని గూడూరు ఎస్‌బిఐ చీఫ్‌మేనేజర్ నరేంద్రబాబు అన్నారు. ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎం.వి.రమణయ్యకు గూడూరు పట్టణంలోని డిఎస్‌ఆర్ కమ్యూనిటీ హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డిప్యూటీ మేనేజర్‌గా పనిచేసిన రమణయ్య నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను చేయడం ద్వారా ప్రత్యేక అభిమానం పొందారన్నారు. విశ్రాంతి ఉద్యోగి రమణయ్యను బ్యాంకు ఉద్యోగులు, కుటుంబీకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, బంధువులు ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు వెంకటపతి, అనిల్, ఆదినారాయణ, సింహాజీ, రమణయ్య వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## పేదలకు పాన్‌బ్రోకర్స్ దుప్పట్లు

సమాజంలో సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషంగా ఉందని గూడూరు పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సోమిశెట్టి చెంచురామయ్య తెలిపారు. గూడూరు పట్టణంలోని జీఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్య, వైద్యం ఇతర సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేయడంతో అనేక మంది లబ్ధి పొందుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి, ఎస్వీ ప్రసాద్, చంద్రమోహన్, వంశీధర్, పాదర్తి ప్రసాద్, గిరిబాబు, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

## ప్రవర్తన బాగుంటే వివాదాలే రావు

ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తన కలిగి ఉంటే ఎటువంటి వివాదాలు దరిచేరవని గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శాంతి తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్‌జైలులో ఇటీవల మండల న్యాయవిజ్ఞాన సదస్సును మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైళ్ళు పరివర్తన కేంద్రాలుగా ఉంటాయన్నారు. సదస్సులో రామకృష్ణారావు, కోటేశ్వరరావు, అరవ పార్వతయ్య, రవికుమార్, రామారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరు ప్రాంత ప్రజానీకానికి
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
వల్లంకొండ వెంకటసుబ్బయ్య
అధ్యక్షులు, చిల్లీస్ కమీషన్ మర్చెంట్స్ అసోసియేషన్
గూడూరు.

LIC భారతీయ జీవన్ బీమా నిగమ్ LIFE INSURANCE CORPORATION OF INDIA
నెల్లూరు డివిజన్ ఎల్‌ఐసి అధికారులకు, గూడూరు బ్రాంచి మేనేజర్ మరియు స్టాఫ్‌కు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, ఏజంటుమిత్రులకు, పాలసీదారులకు, పట్టణశ్రేయోభిలాషులకు మరియు లయన్ మిత్రులకు
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
మీ అందరి జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలని కోరుతూ...
మీ...
Ln. మల్లెమాల మురళీరెడ్డి
Dist., Chairman(Girls Education)
Rtd., LIC Development Officer, Gudur Branch.





మా క్లయింట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరు ప్రాంత ప్రజానీకానికి
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
S. RAMA MOHAN RAO, B.Com., FCA
S.V. Ratnam & Co.,
Chartered Accountants
13/160, Thyagaraja Street, Gudur - 524 101,
Nellore Dist., A.P. Tel: 08624 - 52143.







శుభాకాంక్షలు
తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, గూడూరు ప్రజానీకానికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
కోడూరు శ్రీనివాసులురెడ్డి
టిడిపి సీనియర్ నాయకులు, గూడూరు





మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరు పట్టణ ప్రజలకు
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
SEGU RAMESH
Ex-President,
Gudur Pawnbrokers Association
Gudur, Nellore Dist.,





గూడూరు ప్రాంత ప్రజలకు, పేషంట్లకు, డాక్టర్లకు, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
డా॥ జి.మైథిలి
యం.బి.బి.యస్. యండి., డి.జి.ఓ., ఎఫ్.ఎ.జి.ఇ.
కాన్పులు, గర్భకోశ వ్యాధుల నిపుణులు
మైథిలి హాస్పిటల్
కూరగాయల మార్కెట్ దగ్గర, ఐ.సి.యస్.రోడ్డు, గూడూరు.
ఫోన్. 08624 - 253896.





శుభాకాంక్షలు
రాష్ట్ర పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉద్యోగసంఘ జె.ఎ.సి. వైస్‌చైర్మెన్
షేక్ రియాజ్ అహమద్ గారికి
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం
నెల్లూరుజిల్లా యూనిట్.

వనజాకృష్ణ కళ్యాణ మండపము ఏ/సి
గూడూరు.





నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
మయూరి స్వీట్స్ & బేకరి
ఎన్.టి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్, పాత బస్టాండ్ దగ్గర, గూడూరు.
బ్రాంచీలు: సంగం థియేటర్ దగ్గర, హాస్పిటల్ రోడ్డు, గూడూరు.
ప్రొప్రైటర్: మయూరి శ్యామ్ యాదవ్
సెల్: 9948606664
8885524000

# బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు



## రాశి - మీ వాసి

తేది. 5.1.2018 నుండి
తేది. 11.1.2018 వరకు

ఈ వారము కర్కాటకంలో రాహువు, సింహ కన్య తులా రాశులలో చంద్రుడు, తులలో కుజగురువులు, వృశ్చికంలో బుధుడు, ధనుస్సులో రవి శని శుక్రులు, మకరంలో కేతువు సంచరిస్తారు.

**పంచాంగము:**
శుక్రమౌఢ్యమి జరుగుచున్నది.
ముహూర్తములు లేవు.

**పుష్య మాస కృష్ణ పక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 5 | శుక్ర | చతుర్థి | రా॥ గం.12.31ని॥ |
| తేది. 6 | శని | పంచమి | రా॥ గం.11.00ని॥ |
| తేది. 7 | ఆది | షష్ఠి | రా॥ గం.9.49ని॥ |
| తేది. 8 | సోమ | సప్తమి | రా॥ గం.9.05ని॥ |
| తేది. 9 | మంగళ | అష్టమి | రా॥ గం.8.51ని॥ |
| తేది. 10 | బుధ | నవమి | రా॥ గం.9.07ని॥ |
| తేది. 11 | గురు | దశమి | రా॥ గం.9.54ని॥ |

### మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం బాగుండి ఆదాయం పెరుగుతుంది. త్రోసిపుచ్చలేని అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులుండవు. మానసికంగా స్థిమిత పడతారు. అనుకున్న పనులు సాధించుకొంటారు. వ్యాపకాలు, పరిచయాలు పెరిగి ప్రజా సంబంధాలు బలపడతాయి. కోర్టు కేసులు వాయిదా పడవచ్చును. రావలసిన బాకీలు కొంతమేరకు అందుతాయి.

### వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఆర్థిక సమస్యలతో పాటు బయట వ్యవహార వత్తిడి ఆందోళన కలిగిస్తుంది. వృత్తి, వ్యాపార జీవనం కల వారికి ఆదాయం తగ్గుతుంది. అనుకున్న పనులకు ఆటంకాలు, ప్రయాణాల వల్ల శ్రమ ఉంటుంది. సభలు సమావేశాలలో పాల్గొంటారు. కొన్ని అవసరాలు చెల్లింపులు వాయిదా వేసికొంటారు. కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసికొనలేని పరిస్థితులుండవచ్చును.

### మిథునం

మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఇంట్లో వారితో భేదాభిప్రాయాలు, సమస్యలు రాకుండా చూచుకొనాలి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడవచ్చును. బంధువర్గంతో విభేదాలుండొచ్చు. వృత్తి జీవనం కలవారికి అభివృద్ధి, ఆదాయం బాగుంటుంది. వ్యాపార వర్గాలకు సంతృప్తి ఉండదు మరియు రాబడి తగ్గవచ్చును. శ్రమపడితేగాని అనుకున్న పనులు జరగవు. స్థిరాస్తుల లావాదేవీలు వాయిదా వేసుకొనాలి.

### కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ సంబంధ కార్యకలాపాలలో ఆలస్యం జరుగుతుంది. వస్తు వాహన రిపేర్ల ఖర్చులుంటాయి. పరిచయాలు, వ్యాపకాలు పెరుగుతాయి. అధికారులకు పెరిగిన బాధ్యతల వల్ల శ్రమ, ఉద్యోగులకు కార్య సామర్థ్యం బాగుంటుంది.

### సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఆలోచనలు కార్యరూపం దాల్చకపోవచ్చును. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి ఆదాయం బాగుంటుంది. దుబారా ఖర్చులు తప్పనిసరి కాగలవు. ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్య ప్రయత్నాలలో అనుకూలత, కోర్టు వ్యవహారాలలో అనుకూలత, బంధుమిత్రుల సహాయ సహకారాలు బాగుంటాయి.

### కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో అవకాశాలు పెరిగి ఆదాయము సంతృప్తికరంగా ఉంటుంది. ప్రభుత్వ సంబంధమైన పనులలో అనుకూలత అనుమతులు లభిస్తాయి. అనుకున్న లక్ష్యాన్ని సాధించే అవకాశాలు బాగున్నాయి. రావలసిన బాకీలు కొంత మేరకు లభిస్తాయి. టెండర్లు ఏజన్సీలు లభించే అవకాశమున్నది. ఉపాధి, మార్కెటింగ్ రంగాల వారికి అభివృద్ధి బాగుంటుంది.

### తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

మంచి ఆర్థికావకాశాలు, ఉద్యోగావకాశాలు కలసి వస్తాయి. ఆదాయం తృప్తికరం. పెట్టుబడులకు వ్యాపార విస్తరణకు అవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాల సానుకూలత, రావలసిన బాకీలపై హామీలు గాని, కొంత చెల్లింపులుగాని పొందుతారు. ఉద్యోగులకు అదనపు పనులు, అధికారులకు స్థానమార్పులుంటాయి. అనుకున్న పనులు నెరవేరగలవు. విద్యా ప్రగతి బాగుంటుంది.

### వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా జరుగుతాయి. కుటుంబ సభ్యులతో అభిప్రాయ భేదాలు రాకుండా జాగ్రత్తపడాలి. అధికారుల తోను పబ్లిక్‌తోనూ జాగ్రత్తగా వ్యవహరించండి. ఎక్కువ మొత్తంలో ఖర్చు తగలవచ్చును. చిన్న చిన్న పొరపాట్ల వల్ల మాటలు పడవలసి రావచ్చును. విద్యార్థులు చదువు పై శ్రద్ధ చూపాలి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

### ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ప్రయత్నం చేస్తున్న పనులు సరిగా జరగవు. ఆటంకాలుంటాయి. అయినా చేస్తున్న కృషి నిలపవద్దు. వ్యాపార వర్గాలకు ఆశించిన పురోగతి ఉండదు. వృత్తి జీవనం గలవారికి ఆదాయం సంతృప్తికరం. చిన్న వ్యాపారులకు బాగా జరుగుతుంది. బంధువర్గంతో ఏదో ఒక రూపంలో విభేదాలు రావచ్చును. విద్యా కృషి బాగుంటుంది. గృహ వస్తు వాహన రిపేర్లపైన ఖర్చులు తప్పనిసరి.

### మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. కొన్ని అనవసర ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. వ్యవహారాలు, పనుల వల్ల తీరిక ఉండదు. కాని చేపట్టిన పనులు పేచీలతో సాగుతాయి. టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ చెల్లింపులు మీవి ఆలస్యం కాగలవు. పెట్టుబడులు, కొత్త వ్యాపారాలు ప్రస్తుతానికి విరమించండి. ఆరోగ్యం ఫరవాలేదు. విద్యాప్రగతి బాగుంటుంది.

### కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఆర్థికంగా బలపడతారు. వృత్తి వ్యాపారాలు బాగుండి, ఆదాయం పెరుగుతుంది. ఆత్మీయులకు బంధువులకు సహాయపడతారు. స్థిరాస్తుల లావాదేవీలు జరుగవచ్చును. ప్రభుత్వపరంగా గాని, బయట గాని అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. ప్రభుత్వ పర్మిషన్లు, బ్యాంకు లోన్లు పొందుతారు. అనవసర విషయాలలో జోక్యం చేసికొనవద్దు.

### మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆదాయానికి లోపం రాదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. మీ ఆలోచనలు ప్రయత్నాలు ఫలించగలవు. శాస్త్ర సాంకేతిక క్రీడా రంగాల వారికి మంచి అవకాశాలుండగలవు. వ్యవహారాలలో మీదే పైచేయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత ఉన్నది. ఉద్యోగులకు అధికారుల సహకారం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు.

# వరల్డ్ బిగ్గెస్ట్ బిజినెస్‌మెన్ సోమిరెడ్డి

శ్రీను గల్పిక

భైరవుడో... భార్గవుడో... భాస్కరుడో... మరి రక్కసుడో... అత్తారింటికి దారేది సినిమాలోని పాట బ్యాక్ గ్రౌండ్‌లో వస్తుండగా అప్పుడే జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్ట్‌లో స్పెషల్ ఫ్లైట్ ల్యాండ్ అయ్యింది. అందులో నుండి సూట్లు వేసుకున్న పదిమంది ముందుగా దిగారు. చివరగా సూటు, బూటు, కళ్ళకు నల్లద్దాలు పెట్టుకుని సింహపురి చాణక్య సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగాడు. విమానం వద్దకే పది నల్లటి రోల్స్‌రాయిస్ కార్లు వచ్చి ఆగాయి. సోమిరెడ్డి ముందు కారులో కూర్చోగా సిబ్బంది వెనుక కార్లు ఎక్కారు. బాషా సినిమాలో రజనీకాంత్ కాన్వాయ్‌ని తలపించే రీతిలో సోమిరెడ్డి కాన్వాయ్ పోసాగింది. ఆ కార్లన్నీ నేరుగా జర్మనీ ఛాన్సలర్ కార్యాలయం వద్ద ఆగాయి. ఆ కార్యాలయ సెక్యూరిటీ వచ్చి డోర్ తీయగా సోమిరెడ్డి క్రిందకు దిగాడు. సిబ్బందితో కలిసి కార్యాలయం లోపలకు వెళ్లాడు. సోమిరెడ్డి వచ్చాడన్న విషయం తెలియగానే జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ బయటకొచ్చి పూలబొకే ఆయన చేతికిచ్చి తన ఛాంబర్‌కు ఆహ్వానించింది. అప్పటికే అక్కడ జర్మనీకి చెందిన ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, జర్మనీ మంత్రులు వున్నారు. ఏంజెలా మెర్కెల్ సోమిరెడ్డితో... మీ లాంటి బిలియనీర్స్ మా దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం మా దేశ ప్రజలు చేసుకున్న అదృష్టం... మీరిక్కడ లక్ష మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్‌లు పెడుతున్నారు. కనీసం పది లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ పుణ్యం పూరికే పోదు, ఆ ఏసు ప్రభువు మిమ్మల్ని చల్లగా చూస్తాడు. ఇంతకీ మీరు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పనిచేసారట కదా... అని అడిగింది. అందుకు సోమిరెడ్డి... ఏదో బ్రతకలేని కాలంలో రాజకీయాలలో వుండి మంత్రిగా పనిచేసి బ్రతుకు జట్కా బండిని నెట్టుకొచ్చాను. నేను మంత్రిగా వున్నప్పుడే నా రొట్టె విరిగి జామ్‌లో పడింది. విదేశాలలో నాకున్న వేలకోట్ల ఆస్తులు బయటపడ్డాయి. ఇందుకు నా మిత్రుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. విదేశాలలో నా ఆస్తులు ఎక్కడెక్కడున్నాయో కనిపెట్టింది ఆయనే... ఆ ఆస్తులనే ఆయా దేశాలలో పెట్టుబడులుగా పెట్టి నా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాను. ఇప్పుడు నా ఆస్తులు ఎన్ని వేలకోట్లున్నాయో నాకే తెలియదు. కొన్ని లక్షల మంది నా కంపెనీలలో పనిచేస్తున్నారు. పది సొంత విమానాలు, పదిహేను సొంత హెలికాప్టర్‌లు వున్నాయి. ఈమధ్యనే చైనాలో నాలుగు బుల్లెట్ రైళ్ళను కూడా కొన్నాను. ఇండియాలో బుల్లెట్ రైళ్ళు లేవు కాబట్టి రెండు గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లను కొన్నాను. ఒకప్పుడు నేను ఆయన దగ్గర పనిచేసా నన్న కృతజ్ఞతతో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎక్కడికి పోవాలన్నా నా విమానం, హెలికాప్టర్‌లనే ఇస్తుంటాను. ఎలక్షన్ ఖర్చులు కూడా నేనే పెట్టుకుంటుంటాను. పాపం ఆయన నిప్పులాంటోడు కదా! రాజకీయాల్లో ఏమీ సంపాదించలేదు. తండ్రి ఇచ్చిన రెండెకరాలను కూడా రాజకీయాల్లోకి వచ్చి పోగొట్టుకున్నాడు. అందుకనే ఆ పార్టీకి చెందిన సగం మంది అభ్యర్థుల ఖర్చు కూడా నేనే ఇస్తుంటాను. ఎప్పుడూ పాతిక మంది ఎమ్మెల్యేలు, పది మంది ఎంపీలకు ఖర్చులు నేనే పెడుతుంటాను. ఈ ఏడాది వరల్డ్ బిగ్గెస్ట్ ఇండస్ట్రియలిస్ట్‌ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాను. వచ్చే ఏడాది కల్లా మొదటి స్థానంలో నిలవడమే నా లక్ష్యం అని చెప్పి ఎంఓయుల మీద సంతకాలు చేసి లేచాడు. అప్పుడు ఏంజెలా మెర్కెల్ ఆయనతో... రాక రాక మా దేశం వచ్చారు. మాతో లంచ్ చేసి వెళ్ళండి... మా జీవితంలో అదొక మరపు రాని జ్ఞాపకంగా వుంటుందని కోరింది. అందుకు సోమిరెడ్డి సారీ మేడమ్... లంచ్ డొనాల్డ్‌ట్రంప్‌తో, డిన్నర్ బిల్‌గేట్స్‌తో ఫిక్సయ్యింది. రేపు మార్నింగ్ మాస్కోలో పుతిన్ నా కోసం ఎదురుచూస్తుంటాడు... అపాయింట్‌మెంట్స్ మార్చలేను... ఈసారి ఎప్పుడన్నా మీకు అవకాశం ఇస్తానులే అని చెప్పి అక్కడ నుండి లేచాడు. సోమిరెడ్డి బయటకు రాగానే జర్మనీ ప్రభుత్వ లాంఛనాలతో సెక్యూరిటీ గన్ సెల్యూట్ చేసింది. సోమిరెడ్డి కారెక్కాడు. కాన్వాయ్ బయలుదేరి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. సోమిరెడ్డి కారు దిగి విమానం ఎక్కుతుండగా... చంద్రమోహనా... అనే కేక వినిపించింది. దూరంగా స్టైల్ ఆఫ్ సింహపురి ఆనం వివేకా(66) అరుస్తూ పరుగెత్తుకుంటూ వస్తున్నాడు. అతని పిలుపుకు సోమిరెడ్డి ఆగాడు. ఆయాస పడుతూ వివేకా వచ్చాడు. ఆయనను చూసి సోమిరెడ్డి... ఏం వివేకన్నా, ఇక్కడు న్నావ్ అని అడిగాడు. టూర్‌కు వచ్చాను... నేను బాత్‌రూంకు పోయొచ్చేలోపు విమానం ఎగిరిపోయింది. నన్ను నీ విమానం ఎక్కించుకోవా అని అడిగాడు. దానికి సోమిరెడ్డి... నేను వాషింగ్టన్ వెళుతున్నా... ట్రంప్‌తో బిజినెస్ మీటింగ్ వుంది... ఇండియాకు వెళ్లడం లేదన్నాడు. అందుకు వివేకా... ముందు నీ ఫ్లైట్‌లో ఎక్కుతాను, దారిలో ఏదన్నా ఇండియాకొచ్చే విమానం కనిపిస్తే ఆపి దానిని ఎక్కుతాలే అని అన్నాడు. ఇవేమన్నా ఎర్రబస్సులనుకున్నావా... రోడ్ల మీద ఆపి ఎక్కడానికి... ఎయిర్‌బస్‌లు... ఏదైతే అదవుతుంది... ముందు నా ఫ్లైట్ ఎక్కు అని చెప్పాడు. ఇద్దరూ ఫ్లైట్ ఎక్కారు. విమానం గాల్లోకి లేచి వాషింగ్టన్ వైపు పోసాగింది. ఈలోపు సోమిరెడ్డి, వివేకా పిచ్చాపాటి మాట్లాడుతుండగా, దూరంగా ఎయిర్ ఇండియా విమానం కనిపించింది వివేకాకు. వెంటనే అతను డోర్ వద్దకు పరుగెత్తి... అదిగో ఇండియాకు పోయే విమానం దానిని ఆపండి... అంటూ కేకలు వేస్తూ డోర్ లాగాడు. ఆ దెబ్బకు గాలి దూరి విమానం ఊగసాగింది. ఈ హఠాత్ పరిణామంతో షాక్ తిన్న సోమిరెడ్డి... కెవ్ మంటూ నిముషం పాటు అరిచాడు. ఆ అరుపుకు ఆయన భార్య జ్యోతి, కొడుకు రాజగోపాలరెడ్డి ఉలిక్కిపడి లేచారు. ఆందోళనతో సోమిరెడ్డి ముఖం మీద నీళ్ళు చల్లారు. ఆ నీళ్ళ దెబ్బకు ఆయన ఈ లోకంలోకి వచ్చాడు. అప్పటిదాకా జరిగిందంతా కల అని తెలుసుకోవడానికి ఆయనకు అరగంట పట్టింది. తేరుకున్నాక తనకొచ్చిన కల గురించి తన భార్యకు చెప్పాడు. అది విన్న ఆమె... మీరు ప్రపంచ కోటీశ్వరులు కావడం మాటేమోగాని ముందు టీకి పాలు లేవు, పాలప్యాకెట్లకు డబ్బులివ్వండి అని అడిగింది. అప్పుడే పి.ఎ హజరత్ వచ్చి... సార్, మొన్న ప్రెస్‌వాళ్ళ భోజనాలకుగాను క్యాటరింగ్ వాళ్ళు బిల్లు ఇచ్చారు అని బిల్లు చేతిలోపెట్టాడు. అది చూసిన సోమిరెడ్డి... మన చేతుల్లో డబ్బులు లేకపోవడానికి ఆ కాకాణి గోవర్ధన్‌రెడ్డే కారణం. విదేశాలలో నాకున్న ఆస్తుల డాక్యుమెంట్లు ఒరిజినల్స్ ఎక్కడో దాచిపెట్టి నకిలీవి మాత్రమే ప్రెస్‌కు చూపిస్తున్నాడు. అతని మీద ఇప్పుడే 5కోట్లకు పరువు నష్టం దావా వేస్తా... ఈ దెబ్బతో నా విదేశీ ఆస్తుల ఒరిజినల్ డాక్యుమెంట్లన్నా రావాలి... లేకుంటే కాకాణి నుండి 5కోట్ల డబ్బు లన్నా రావాలి అంటూ లాయర్ వద్దకు వెళ్లడానికి లేచాడు.

# కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు



మంత్రి సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా మంత్రులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులందరూ ఈ నెల 1వ తేదీ కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగిపోయారు. జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ నగరంలోని వారి స్వగృహాల్లో అందుబాటులో ఉండటంతో అటు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వారిని కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, స్వీట్లు, పండ్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజును క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు వారిని కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. జేసి ఇంతియాజ్, జేసి-2 వెంకటసుబ్బారెడ్డి, నుడా వైస్‌ఛైర్మెన్ ఢిల్లీరావు, తెలుగు గంగ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ ప్రశాంతి, ఆర్డీఓలు హరిత, భక్తవత్సలరెడ్డి, శీనా నాయక్, అరుణ్‌బాబు, బాపిరెడ్డి కలెక్టర్ ముత్యాలరాజును కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమాలలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయుడుపేట పాత బస్టాండ్ వద్దనున్న నక్కలోళ్ళు పెద్దసంఖ్యలో బంగ్లాకు వచ్చి కలెక్టర్‌ను కలిసి తమ సంప్రదాయ పద్ధతిలో ఆయన్ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని తన నివాసంలో అందుబాటులో వుండటంతో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని నగరంలోని అన్ని డివిజన్ల ప్రధాన నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, అధ్యక్ష కార్యదర్శులు, కార్పొరేటర్లు కలిసి పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కిలారి వెంకటస్వామి నాయుడును గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని ఆయన నివాసంలో వివిధ డివిజన్ల నుంచి ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు అధికారులు, కార్పొరేటర్లు, కార్మికులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఉద్యోగులకు పంచిపెట్టారు. జడ్పీ సిఇఓ సిహెచ్ సుబ్రహ్మణ్యం, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ముత్యాలరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నక్కల సామాజికవర్గ ప్రజలు

# పరిశోధనలతోనే ప్రగతి

## నెల్లూరులో రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్



సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ముఖ్యఅతిథులు

నెల్లూరు, సుబేదారుపేటలోని సెయింట్‌జోన్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో మూడురోజుల రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌ను 3వ తేదీ ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్ అయినప్పటికి రాష్ట్ర మంత్రులు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఈ బాలల వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పరిశోధనలతోనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రగతిని సాధించగలుగుతామని చెప్పారు. ప్రభుత్వాలు కూడా పరిశోధనలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవరచుకుని ఉపాధ్యాయుల నుండి మరింత విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. విద్యార్థుల్లో విద్య, విజ్ఞానం, ఆలోచనా దృక్పథం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు.

మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ జాతి యొక్క సంపదని, సైన్స్‌లో ప్రతిభ కలిగి, ముందుండి దేశాన్ని నడిపించాలన్నారు.

నగర శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరికి ఒక టాలెంట్ ఉంటుందని, అది విద్య, ఆటలు ఏదైనా దానిని వెలికి తీయాలన్నారు. ఇంజనీరు, డాక్టర్లు చదువులు కాకుండా ఇతర రంగాలను ఎంచుకొని జీవితంలో ఎదగాలన్నారు.

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయాలన్నారు. ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు ఎన్ని వసతులు కల్పించినా, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చదవడానికే మొగ్గు చూపిస్తున్నారన్నారు.

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం సైన్సులో అనుకున్నంతగా అభివృద్ధి చెందలేదని, గత 25సంవత్సరాల్లో ఒక్క నోబుల్ బహుమతి కూడా దేశానికి రాలేదన్నారు.

నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సైన్సు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల శ్రీహరికోటలో 104ఉపగ్రహాలు ఎగుర వేయటం, భారతదేశానికి గర్వ కారణం అన్నారు. చెముడుగుంట సైన్సు మ్యూజియం సెంటరుకు నుడా పరిధిలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు.

తొలుత ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు, ప్రజాప్రతినిధులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసులురెడ్డి, డి.ఇ.ఓ శామ్యూల్, సర్వశిక్షా అభియాన్ పి.ఓ ఇ.విశ్వనాథ్, శాస్త్రవేత్త జగదీష్, ఎస్‌సిఇ ఆర్‌టి లక్ష్మి వాట్స్, ఆప్‌కాబ్ ఛైర్మెన్ కొండూరు పోలిశెట్టి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ మలేషియా విజేత కమలేష్



డ్రా తీసి విజేతను ప్రకటిస్తున్న నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరులోని సిఎంఆర్, చందన బ్రదర్స్‌లో జరుగుతున్న న్యూఇయర్, క్రిస్మస్, సంక్రాంతి అమేజింగ్ సేల్ బంపర్‌డ్రాలో భాగంగా ఈ నెల 3వ తేదీన బంపర్‌డ్రాను నిర్వహించారు. నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి డ్రా తీసారు. ఈ డ్రాలో నెల్లూరురూరల్ నరుకూరుకు చెందిన ఎం.కమలేష్‌ను మలేషియా ట్రిప్ విజేతగా ప్రకటించారు. మాజీఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి వీక్లీ డ్రాను తీసి నెల్లూరు శాంతినగర్‌కు చెందిన సిహెచ్ రిషిగ్రేస్‌ను మోటార్ బైక్ విజేతగా ప్రకటించారు. డైలీ డ్రా 8 గృహోపకరణాల డ్రాను ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మెన్ చాట్ల నరసింహారావు తీసి విజేతల పేర్లను వెల్లడించారు. అలాగే క్రిస్మస్ బంపర్‌డ్రా కారు విజేత కాకాని ఏంజల్‌కు ముఖ్యఅతిథుల చేతులమీదుగా కారును అందజేశారు. డైలీడ్రా విజేతలు 50 మందికి మైక్రో ఓవెన్, గ్రైండర్, మిక్సీ, డిన్నర్‌సెట్, గ్లాస్‌టాప్ స్టౌ, ఇండక్షన్ స్టౌ, రైస్‌కుక్కర్, కీప్‌ఆన్ కుక్కర్‌లను అతిథులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ అధినేత మావూరు వాసు, రాజీయాడ్స్ పెంచలయ్య పాల్గొన్నారు.

### శతాధిక వృద్ధురాలికి

# విజయవంతంగా శస్త్రచికిత్స

## నెల్లూరు అపోలో వైద్యుల ఘనత



సాధారణంగా 70 ఏళ్లు దాటిన వాళ్ళకే ఆపరేషన్‌లు చేయడానికి డాక్టర్లు నిరాకరిస్తుంటారు. అలాంటిది 103 ఏళ్ల వృద్ధురాలి తుంటి ఎముకకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ఆమెను తిరిగి నడిచేలా చేసారు నెల్లూరు అపోలో వైద్యులు. వివరాలలోకి వెళితే టి.పి.గూడూరు మండలం సౌత్‌ఆములూరుకు చెందిన 103 ఏళ్ల గాలి సుబ్బమ్మ తుంటి ఎముక విరిగి నడవలేని పరిస్థితిలో నొప్పితో బాధపడసాగింది. చెన్నై, హైదరాబాద్‌లలోని ఆసుపత్రులకు తీసుకెళ్లినా ఈ వయసులో మత్తు ఇచ్చి ఆపరేషన్ చేయలేమని చెప్పారు. ఆమె కుటుంబసభ్యులు చివరి ప్రయత్నంగా నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ కేసును పరిశీలించిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వివేకానందరెడ్డి మత్తు డాక్టర్ ఎం.వి.ఎస్.చైతన్య సహకారంతో ఎంతో క్లిష్టమైన తుంటి ఎముక సరిచేసే హిప్ ఆపరేషన్‌ను డిసెంబర్ 19న విజయవంతంగా పూర్తి చేసారు. ఇప్పుడు ఈ శతాధిక వృద్ధురాలు శుభ్రంగా కోలుకుని నడవగలుగుతోంది.

# లయన్స్ గవర్నర్ పర్యటన



లయన్స్ క్లబ్ గవర్నర్ నామినేని మోహన్‌రావు ఈ నెల 2వ తేదీన నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా కస్తూరిదేవి స్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభమస్తు షాపింగ్‌మాల్, హోటల్ అతిథి గ్రాండ్ వారి సౌజన్యంతో 250 మంది విద్యార్థినులకు కొత్త పాదరక్షలు, 30మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీగవర్నర్ వై.అమృతవల్లి, లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు యిమ్మడిశెట్టి సురేష్‌కుమార్, శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేత బయ్యా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పక్షుల పండక్కి రండహో...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 7, 8, 9 తేదీలలో సూళ్లూరుపేటలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌లో జిల్లా ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ ఎ.ఎం.డి.ఇంతియాజ్ కోరారు. బుధవారం నెల్లూరు వీఆర్‌సి గ్రౌండ్ నుండి నర్తకి సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర దేశాల నుండి వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి సంతాన ఉత్పత్తికై ఫ్లెమింగో, పెలికాన్, గూడకొంగలు వంటి పక్షులు ఈ సంవత్సరం అధిక సంఖ్యలో నేలపట్టుకు చేరుకొని ఆకర్షణీయ వాతావరణం ఏర్పడిం దన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట, అటకానితిప్ప, నేలపట్టు, బి.వి.పాలెంలలో సందర్శకులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కవిసమ్మేళనాలు, క్రీడలు, వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా 2కిలోమీటర్ల పరుగుపందేలు, పడవ పందేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బి.వి.పాళెంలో బోటుషికారు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈవెంట్




జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్ అజీజ్, జేసీ ఇంతియాజ్

మేనేజ్‌మెంట్‌కై విబ్రి సంస్థకు అందజేయడం జరిగిందని, వారు టి.వి. సినీ కళాకారులు, తమన్ సంగీత సారథ్యంలో పలు కార్యక్రమాలు సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడతాయని తెలిపారు. నగర మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పక్షుల ప్రేమికులు, సౌందర్యోపాసకులు, నగర ప్రజలు విరివిగా ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ -2 వెంకటసుబ్బారెడ్డి, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు జయప్రకాష్, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, విబ్రి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు స్కేటింగ్ రింక్

అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత వున్న స్కేటింగ్ క్రీడకు నెల్లూరుజిల్లాలో పెద్దపీట వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా స్కేటింగ్ రింకు నెల్లూరులోని కొత్తూరులో నెలకొల్పనున్నారు. రూ.6.50 కోట్లు స్మార్ట్‌సిటీ నిధులతో దీన్ని నిర్మించ నున్నారు. దాంతోపాటు నియోజకవర్గాలకు మైదానంలో భాగంగా ఇండోర్ స్టేడియంతో పాటు ఇతర కోర్టులు రానున్నాయి. వాకర్స్‌కు అనువుగా ఏసి క్రీడా మైదానంలో రూ.40లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. నెల్లూరురూరల్ పరిధిలోని కొత్తూరు దగ్గర 6.50 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. క్రీడా వికాస కేంద్రాలు కింద నెల్లూరుకు మైదానం మంజూరైంది. దీన్ని 2.50 ఎకరాల్లో నిర్మించేలా అధికారులు మ్యాప్ చేశారు. దీనికోసం స్మార్ట్‌సిటీ నిధుల క్రింద రూ.6.50కోట్లు ఖర్చు చేయను న్నారు. క్రీడాభివృద్ధి సంస్థకు ఎలాంటి భారం లేకుండా స్మార్ట్ సిటి కింద కేంద్ర ప్రభుత్వం దీన్ని నిర్మించనుంది. 6.50 ఎకరాల్లో 2.50 ఎకరాలు స్కేటింగ్ రింకు నిర్మించనున్నారు. మిగతా 4 ఎకరాల్లో ఇండోర్ స్టేడియంతో పాటు రెండు షటిల్ కోర్టులు, 400 మీటర్ల ట్రాక్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు ఆడేలా మైదానాలు నిర్మించనున్నారు.

ఏసి క్రీడా మైదానంలో వాకర్స్‌కు ట్రాక్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారి కోసం క్రీడాప్రాధికార సంస్థ రూ.40లక్షలు ఖర్చు చేయనుంది.

## జిల్లా కలెక్టర్ చొరవతోనే...

నెల్లూరులో స్కేటింగ్ రింక్ ఏర్పాటుకు నెల్లూరుజిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు చొరవతోనే ప్రతిపాదనలు చేయగలిగినట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.వి.రమణయ్య పేర్కొన్నారు. స్మార్ట్‌సిటీ నిధుల కింద నెల్లూరులో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. స్కేటింగ్ రింక్ రాకతో ఎంతోమంది క్రీడాకారులకు ప్రయోజనం కలుగుతుందని, మైదానంలో వాకింగ్ ట్రాక్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ట్రాక్ రాకతో శిక్షణ క్రీడాకారులు, వాకర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

# సిగ్గుపడాల్సింది... వేయనందుకా? వేసినందుకా?

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవా లుగా ముద్రపడ్డ ఎన్టీఆర్, వై.యస్‌లు చేపట్టిన పథకాలైతే ప్రజల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోయాయి. ఈ నాయకు లెవరూ తమకు ఓట్లేసిన ప్రజలను బాని సలుగా చూడలేదు. తమను తాము పాల కులుగా ఫీలవ్వలేదు. ప్రజలకు నిత్య సేవకులుగానే వాళ్ళు నడుచుకున్నారు. ప్రజలనే దైవంగా భావించారు. ప్రజల ఆత్మగౌరవానికి అత్యంత విలువ ఇచ్చారు. ఓట్ల రూపంలో వాళ్లెప్పుడు కూడా ప్రజ లను తక్కువ చేసి చూడలేదు. చులకన చేసి మాట్లాడలేదు.

అదేంటో కాని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం రాష్ట్ర ప్రజలు చాలా చులకనగా కనిపిస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లలో తెలుగు దేశంపార్టీని గెలిపించాలంట. ఒకటి రెండు నియోజకవర్గాలలో టీడీపీ ఓడి పోతే, ఆ పార్టీకి ఓటేయని దానికి ప్రజలు సిగ్గుపడాలట... ఏం మాటలివి. ఓటు వేయని దానికి కాదు, 2014లో వేసిన దానికి చాలామంది సిగ్గుపడుతున్నారు. ఈ నాలుగేళ్లలో ఏం పొడిచారని ఓట్లేయాలి. అమరావతి రాజధాని అన్నారు, వేల ఎకరాల మాగాణి భూములను బీడుగా పెట్టారు. రాజధాని పేరుతో విదేశాలు తిరుగుతూ కోట్లాది రూపాయలు తగలేస్తు న్నారు. సెజ్‌ల పేరుతో పేదల భూములను లాగేస్తున్నారు. ఋణమాఫీ హామీతో అధికారంలోకి వచ్చారు. దానిని తూతూ మంత్రంగా అమలు చేశారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోంది. వేలకోట్లు దుర్వినియోగమవుతున్నాయి. ప్రత్యేక హోదాను పోరాడి తేలేకపోయారు. కేంద్రం బాధ్యతగా పూర్తి చేయాల్సిన పోలవరం ప్రాజెక్ట్‌ను నేను చేస్తానంటూ తీసుకుని దానిని త్రిశంకుస్వర్గంలో వుంచారు. అధికారపార్టీ నేతలే మహిళలు, దళితులపై యధేచ్ఛగా దాడులకు పాల్పడుతున్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మంచి గోరంత అయితే నష్టం కొండం తగా వుంది.

రాష్ట్రంలో ప్రజలు హర్షించేలా ఎగిరి గంతులేసేలా చంద్రబాబు పరిపాలనలేదు. 2004-09ల మధ్య సాగిన వై.యస్. పరి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీసింది. ఆ పార్టీ ఈ పార్టీ అని లేకుండా అన్ని పార్టీలవాళ్ళు, ఆ కులం ఈ కులం అని లేకుండా అన్ని కులాల వాళ్ళు బాగు పడ్డారు. రాష్ట్రంలో ఆ రంగం ఈ రంగం అని కాకుండా అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి. ఆయన పాలనలో అసంతృప్తికి లోనయినవాళ్ళు లేరు. ఆయన చేపట్టిన ప్రాజెక్ట్‌లు, సెజ్‌లు, తెచ్చిన పథకాల మూలంగా అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొం దారు. ప్రజలకు ఇంత మేలు జరిగితేనే 2009 ఎన్నికల్లో ఆయనకు వచ్చిన సీట్లు 155. అది కూడా కంబైన్డ్ రాష్ట్రంలో... 294 అసెంబ్లీ సీట్లలో. నేను ఇంత చేసినా సీట్లు తగ్గాయని ఆయన ప్రజలను నిందించలేదు. నాకు ఓటేయనందుకు సిగ్గుపడండంటూ ప్రజలను దూషించలేదు. మనలోనే ఇంకా ఏదో లోపం వుందని భావించాడు. ప్రజల్లో మనపై ఇంకా కొంత అసంతృప్తి ఉంది, అదేదో తెలుసుకుని సరిదిద్దుకుందామని తన పార్టీ శ్రేణులకు చెప్పాడు. ప్రజల పట్ల వినయం అంటే అది. నాకు ఓటేయకపోతే మీరు సిగ్గు పడాలి... అని ప్రజలను ఒక నాయకుడు అనడం అంటే ఆయన దృష్టిలో ప్రజలు మనుషులుగా వున్నారా లేక జంతువు ల్లాగా, బానిసల్లాగా వున్నారా అన్నది అర్థం కావడం లేదు.

# ఆరని మంటలు

***ఒకప్పుడు సి.వి.శేషారెడ్డి... ఆ తర్వాత ఆదాల ప్రభాకర్‌రెడ్డి... ఇప్పుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి... గత పాతికేళ్ళ కాలంలో తెలుగుదేశం నాయకుడు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ప్రత్యర్థులు మారారంతే... సర్వేపల్లి నియోజకవర్గం కేంద్రంగా సాగే రాజకీయ యుద్ధం మాత్రం ఆగడం లేదు. సోమిరెడ్డి ఎవరితోనూ యుద్ధం ఆపడం లేదు. సరికదా ప్రత్యర్థి, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తన యుద్ధాన్ని మరింత ముమ్మరం చేసాడాయన.***

2014 ఎన్నికల్లో సర్వేపల్లి నుండి వైసిపి అభ్యర్థిగా కాకాణి, టీడీపీ అభ్యర్థిగా సోమిరెడ్డిలు పోటీ చేయడం, కాకాణి కొద్దిమెజార్టీతో గెలవడం తెలిసిందే! ఈ ఎన్నికలకు ముందు సోమిరెడ్డి, కాకాణిలు వేర్వేరు పార్టీలలో వున్నప్పటికీ ఎలాంటి రాజకీయ శత్రుత్వం ఉండేది కాదు. కాని 2014 ఎన్నికల్లో ప్రత్యర్థులు కాబట్టి ఎన్నికల తర్వాత కూడా ఆ రాజకీయ వైరం కొనసాగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సర్వేపల్లి రాజకీయాలను హీటెక్కిస్తూ వచ్చారు. ఇలా వేడెక్కిన రాజకీయాలు 2016 సంవత్స రాంతంలో కీలక మలుపుతిరిగాయి. రాజకీయ పోరాటం వ్యక్తిగత పోరాటంగా మారింది. వ్యక్తిగత విమర్శలకు దిగారు. భూకబ్జాలు, ఆస్తుల గురించి ఆరోపణలు చేసుకున్నారు. ఈ పరంపరలోనే 2016 డిసెంబర్‌లో కాకాణి ప్రెస్‌మీట్ పెట్టి మరీ... సోమిరెడ్డికి సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్ దేశాలలో వేలకోట్ల రూపాయల ఆస్తులున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించాడు. అంతే కాదు, విదేశాలలో వున్న బ్యాంకు అకౌంట్లు అంటూ కొన్ని బ్యాంకుల పాస్‌పుస్తకాలను, లావాదేవీలు జరిపారంటూ కొన్ని పత్రాలను చూపించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరుతో ఇంకో పాస్‌పోర్టు వుందంటూ పాస్‌పోర్టును, ఆయన ఆయా దేశాలకు వెళ్లాడంటూ అందులో పొందుపరచిన వివరాలను వెల్లడించారు. మీడియాలో ఇది చూసి సోమిరెడ్డికే మైండ్ బ్లాకయ్యింది. నాకు తెలియకుండా విదేశాలలో నాకు వందలకోట్ల ఆస్తులు ఎక్కడనుండి వచ్చాయబ్బా అనుకుని డైలమాలోపడ్డారు. ఏదేమైనా కాకాణి తనపై చేసిన ఆరోపణల విషయంలో నిజాలు నిగ్గుతేల్చాలని ఆయన నెల్లూరురూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, పోలీసులు తీగ లాగితే డొంకంతా కదలడం తెలిసిందే!

చిత్తూరుజిల్లాకు చెందిన చిరంజీవి అలియాస్ మణిమోహన్ అనే వ్యక్తి సృష్టించి ఇచ్చిన నకిలీ పాస్‌పోర్టు, బ్యాంకుల పాస్‌బుక్‌లు, ఇమిగ్రేషన్ పత్రాలను నమ్మి కాకాణి అప్పుడు తన గోతిలో తానే పడ్డాడు. నెల్లూరురూరల్ పోలీసులు 2017 జనవరిలోనే చిరంజీవి అలియాస్ మణిమోహన్‌ను అరెస్ట్ చేయడంతోనే సోమిరెడ్డి విదేశీ ఆస్తుల స్టోరీ అంతా తుస్ అని తేలిపోయింది. అయితే కథ అక్కడితో ముగిసిపోలేదు. తనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకుగాను కాకాణిపై నెల్లూరురూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును విచారించిన పోలీసులు కాకాణిపై ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే! గత ఏడాది 36వారాలపాటు ఆయన పోలీసుస్టేషన్‌కు వెళ్ళి సంతకం చేసొచ్చిన దాఖలాలు కూడా వున్నాయి.

అయితే ఇక్కడితో కూడా వీళ్ళ మధ్య పోరు ఆగలేదు. ఇటీవలకాలంలో కూడా సోమిరెడ్డికి విదేశాల్లో ఆస్తులున్నాయని, సిబిఐ ద్వారా విచారణ జరిపించి వాటి బండారం బయటపెట్టాలంటూ కాకాణి డిమాండ్ చేశారు. ఈ దశలో సోమిరెడ్డి వెనక్కి తగ్గలేదు. తనకు విదేశాలలో వేలకోట్ల ఆస్తులున్నాయని అబద్ధపు ప్రచారం చేసి, తన పరువుకు నష్టం కలిగించినందుకు 5కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ కాకాణిపై నెల్లూరుజిల్లా సివిల్ కోర్టులో సెక్షన్ 26 ఆర్డర్-7 రూల్ క్రింద పరువునష్టం దావా వేసారు. అంటే వీరి మధ్య రాజకీయ పోరాటం ఇక నుండి న్యాయపోరాటంగా మారిందన్నమాట. ఎలాగూ ఈ ఏడాదిలోనే ఎలక్షన్స్ వచ్చే అవకాశాలున్నాయి. ఇక సెగ తగ్గే అవకాశం లేదు. ఎలక్షన్ దాకా వీరిమధ్య ఈ మంటలు పెరగడమే కాని, ఆరడం అంటూ ఉండదు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ వేడుకలు

కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ వేడుకలు గత నెల 31న నెల్లూరు ఇందిరాభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు భవానీ నాగేంద్రప్రసాద్ సేవాదళ్‌ను స్థాపించిన డాక్టర్ నారాయణ్ సుబ్బారావు హర్డికర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరాధ్యక్షుడు ఉడతా వెంకట్రావు, మాజీఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి కనకట్ల రఘురామ్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలసుధాకర్, నారాయణ, అల్లాఉద్దీన్, డిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అనూరాధారెడ్డి, మంజుల పాల్గొన్నారు.

# నెల్లూరుకు క్రికెట్ గని...

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో జరిగే సంక్రాంతి సంబరాలలో ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడుతో కలిసి పాల్గొనబోతున్నారు. ఆరోజు మధ్యాహ్నానికి ఆయన వెంకటాచలంలోని అక్షర విద్యాలయంకు చేరుకుంటారు. భోజనానంతరం స్వర్ణభారత్ ట్రస్ట్‌కు వచ్చి, సంక్రాంతి వేడుకలలో పాల్గొంటారు. ధోని వస్తుండడంతో నెల్లూరుజిల్లాలో క్రికెట్ అభిమానులకు పెద్ద పండుగ వచ్చినట్లయ్యింది. ఆయన రాక కోసం అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు 11వ తేదీ నెల్లూరొచ్చి 15వ తేదీ దాకా ఇక్కడే వుంటారు. పాతమిత్రులతో విందు సమా వేశంలో పాల్గొంటారు. పండుగరోజుల్లో సొంత ఊరిలో బంధువులు, మిత్రులతో గడపనున్నారని, ఎటువంటి అధికారిక కార్యక్రమాలు పెట్టుకోవడం లేదని తెలుస్తోంది. కాగా, స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగే సంక్రాంతి సంబరాలకు ఉభయ రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్‌రావు, తమిళనాడు గవర్నర్ బన్వారీలాల్ పురోహిత్‌లు కూడా హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం.



## జగన్ కోసం జనం

వైకాపా అధినేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్ర ఈనెల 20వతేదీన నెల్లూరుజిల్లాలోకి ప్రవేశించనున్నట్లు తెలుస్తోంది. ఆయన రాకకోసం వైసిపి అభిమానులు, కార్యకర్తలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. వైయస్సార్ కడప జిల్లా ఇడుపులపాయ నుండి మొదలైన జగన్ ప్రజాసంకల్పయాత్ర కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల మీదుగా సాగి ప్రస్తుతం సీఎం చంద్రబాబు సొంత గడ్డ చిత్తూరుజిల్లాలో జరుగుతోంది. ఇప్పటివరకు పర్యటించిన అన్ని జిల్లాలో జగన్ పాదయాత్రకు జనం జాతర మాదిరిగా వచ్చారు. పాదయాత్రలో ఇప్పటికే 700 కిలోమీటర్ల మైలు రాయిని ఆయన అధిగమించాడు. ఖచ్చితంగా వెయ్యో కిలోమీటర్ మైలురాయికి నెల్లూరు జిల్లానే వేదిక కాగలదు.

ఈ నెల 20 లేదా ఒకరోజు ముందు వెనుక అయినా జగన్ జిల్లాలోకి ప్రవేశించే అవకాశముంది. శ్రీకాళహస్తి తర్వాత జగన్ జిల్లాలోకి ప్రవేశించనుండడంతో జిల్లా వైసిపి శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. జగన్ పాదయాత్రలో జిల్లాలోని 10అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించేలా వీలైనంత ఎక్కువ పల్లెలను పలుకరించేలా పార్టీ నాయకులు ప్లాన్ చేస్తున్నారు.

# జనసైన్యంకు.. మింగుడుపడని 'కత్తి'



*అతనొక చిన్న నటుడు.. తక్కువ సినిమాలలో నటించాడు... అందులోనూ గుర్తుండిపోయే క్యారెక్టర్ లేమీ కావు... అయితే ఇప్పుడతను సినిమాలలో కన్నా న్యూస్‌ఛానెల్స్ ద్వారా పాపులర్ అయిపోయాడు. రాష్ట్ర మంతా తెలిసేలా గుర్తింపు పొందాడు. అతడే కత్తి మహేష్. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జనసేన అభిమానులకు కొరుకుడు పడని కొయ్యగా మారిన వ్యక్తి.*

రాష్ట్ర రాజకీయాలలో పవన్ పాత్ర ఏమిటి అనే దానిపై క్లారిటీ లేదు. పవన్ వ్యవహారశైలిని చూసిన ఎవరికైనా అతను చంద్రబాబు పంజరంలో చిలకేననే విషయం ఇట్టే అర్థమైపోతుంది. కాకాపోతే పవన్ అభిమానులే ఇంకా అర్థం చేసుకోవడం లేదు. పవన్ వ్యవహారశైలిపై వైకాపా శ్రేణులు బాగానే ధుమ్మెత్తి పోసాయి. అయితే పవన్‌ను ఆడుకోవడంలో కత్తి మహేష్ ముందు వైకాపా నాయకులు కూడా సరిపోవడం లేదు. టీవీ ఛానల్స్ చర్చా వేదికలలోనూ, సోషల్ మీడియాలోనూ పవన్‌ను కడిగేయడంలో, ఆయనను ప్రశ్నించడంలో కత్తి మహేష్ నిముషం కూడా గ్యాప్ ఇవ్వడం లేదు. ఒక్కోసారి వితండవాదానికి కూడా దిగుతూ పవన్ అభిమానులకు మెంటలెక్కిస్తున్నాడు. పవన్‌పై అతను విపరీత వ్యాఖ్యలు చేసివున్నాడు. అభిమానులకు కోపమొచ్చి కత్తిని తీవ్రస్థాయిలో దూషించడమే కాక అతన్ని చంపుతామని సోషల్ మీడియా ద్వారానే బెదిరించారు. కాని, కత్తి మహేష్ ఇవేమీ లెక్క చేయకుండా పవన్‌పై మరింతగా రెచ్చిపోతున్నాడు. దమ్ముంటే తనతో చర్చకు రావాలని పవన్‌కే నేరుగా సవాల్ విసురుతున్నాడు. ఈ కత్తిని ఎలా అదుపు చేయాలో తెలియక పవన్ జనసేన జుట్టు పీక్కుంటోంది.









# 7వ వర్ధంతి

పూజ్యులు, మా ఇంటి దైవం

మా పురోభివృద్ధికి ముఖ్యకారకులు, "మిత్రబంధు"

## శ్రీ నారపరెడ్డి కోదండరామరెడ్డి, M.A. గారు

(మైపాడు వాస్తవ్యులు)

స్వర్గస్తులై తేది 05-01-2018 నాటికి

ఏడు సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా

ఆయన దివ్యస్మృతిని స్మరించుకుంటూ

వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

**శ్రీమతి నారపరెడ్డి సులోచనమ్మ** - భార్య

| కుమారులు | - | కోడళ్ళు |
|---|---|---|
| డాక్టర్. ఎన్.విష్ణుస్వరూప్‌రెడ్డి<br>ఇ.ఎన్.టి & ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్,<br>కేర్ హాస్పిటల్, బంజారాహిల్స్, హైదరాబాద్. | - | డాక్టర్. శాంతి<br>ఒబేస్టిట్రిషియన్ & గైనకాలజిస్ట్<br>అపోలో హాస్పిటల్, జూబ్లీహిల్స్, హైదరాబాద్. |
| ఎన్.వినోద్‌రెడ్డి<br>ఛైర్మెన్ & ఎం.డి., సిఆర్ఎంఐటి గ్రూప్, బెంగుళూరు. | - | శాలిని<br>డైరెక్టర్, సిఆర్ఎంఐటి గ్రూప్, బెంగుళూరు. |

| కుమార్తెలు | - | అలుళ్ళు |
|---|---|---|
| జి.సుప్రియ | - | జి.విజయసింహారెడ్డి<br>డైరెక్టర్, ఫార్చ్యూన్ ఇండియా బిల్డర్స్, బెంగుళూరు. |
| ఎన్.పద్మప్రియ | - | ఎన్.చంద్రారెడ్డి<br>ఛైర్మెన్ & ఎం.డి., ఫార్చ్యూన్ ఇండియా బిల్డర్స్, బెంగుళూరు. |

మనుమలు, మనుమరాండ్రు

జి.అభిషేక్‌రెడ్డి, సిఆర్ఎంఐటి (డైరెక్టర్, ఆస్ట్రేలియా), వైష్ణవి

జి.అనుదీప్(డైరెక్టర్, సిఆర్ఎంఐటి సొల్యూషన్స్, యు.యస్.ఏ)

రాహిల్, రుషిల్ సాకేత్, విషాల్, మేఘన, హర్ష, సంజన, వినూష

మునిమనుమరాలు - అమైర

Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com